f t i /manamnews
www.manamnews.com


# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
బుధవారం
13-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 250
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, బుధవారం, తిథి : చతుర్దశి తె.02.21 వరకు, నక్షత్రం: మఖ, తె:02.01 వరకు, వర్జ్యం: ఉ.10.58-12.46 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.47-12.36 వరకు, రాహుకాలం: మ.12.12-01.43 వరకు


## రాజద్రోహంపై పిటిషన్లు..

రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు



# ఇలాంటివి ఎన్నో చూశాం..

# భయపడే ప్రసక్తే లేదు..!

### నేనొస్తున్నా... ఎవరూ భయపడాల్సిన పనిలేదు

మొరిగితే పట్టించుకోను.. అతిక్రమిస్తే ఉపేక్షించను

కక్షసాధింపు తప్ప చేసేది ఏమీ లేదు

నియంత పాలనకు బుద్ధి చెబుదాం


తెలుగువాడి సత్తా చూపెడతాం

చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటపడతారు

నందమూరి బాలకృష్ణ

జగన్ 16 నెలలు జైలులో ఉండి వచ్చారు.. చంద్రబాబును 16 రోజులైనా జైలులో పెట్టాలని జగన్ కుట్ర : బాలకృష్ణ

మిగతా.. 2లో




## ఏసీబీ కోర్టులో చంద్రబాబు పిటిషన్ కొట్టివేత

మిగతా.. 2లో

చంద్రబాబుకు జైల్లోనే ఎక్కువ భద్రత..

హౌస్ రిమాండ్‌లో ఏమైనా జరిగితే ఎవరిది బాధ్యత?: ఏసీబీ జడ్జి

### బెయిల్ పిటిషన్‌పై నేడు హైకోర్టులో విచారణ

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ అక్రమ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు హౌస్ కస్టడీపై ఏసీబీ కోర్టు తీర్పును వెల్లడించింది. హౌస్ కస్టడీ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు న్యాయమూర్తి తిరస్కరించారు. జైలు రిమాండ్‌ను హౌస్ రిమాండ్‌గా మార్చాలన్న పిటిషన్‌ను ఏసీబీ కోర్టు తిరస్కరించింది. దీంతో సీఐడీ వాదనలతో కోర్టు ఏకీభవించినట్లయ్యింది. సోమవారం ఉదయం నుంచి ఈ తీర్పుపై నెలకొన్న ఉత్కంఠకు మంగళవారం సాయంత్రానికి తెరపడింది. అయితే.. ఈ తీర్పు తర్వాత చంద్రబాబు తరపు న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్లు తెలిసింది.



### కొత్త భవనంలో రోజుకో కొత్త అంశం

కొత్త పార్లమెంట్‌లో ప్రత్యేక సెషన్ వేళ.. 5

సిబ్బందికి కొత్త యూనిఫాం..!

ఈనెల 18 నుంచి 22 వరకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు



### శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రండి

సీఎంకు టీటీడీ చైర్మన్, ఈవో ఆహ్వానం 2

## మా ఆయన భద్రతపై భయంగా ఉంది

కన్నీటి పర్యంతమైన భువనేశ్వరి

చంద్రబాబు భద్రతపై భువనేశ్వరి ఆందోళన

రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబుకు అండగా ఉండాలి : భువనేశ్వరి

**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** టీడీపీ అధినేత చంద్రబాబు భద్రతపై తనకు భయంగా ఉందని ఆయన సతీమణి భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం జైలులో మంగళవారం సాయంత్రం చంద్రబాబును భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మణి కలిశారు అనంతరం జైలు వద్ద భువనేశ్వరి మీడియాతో మాట్లాడుతూ.. జైలు నంచి త్వరగా బయటకు వచ్చి ప్రజాసేవ చేస్తానని చంద్రబాబు అన్నారు. ప్రజలే తనకు ..మిగతా 2లో



**చంద్రబాబును కలిసిన కుటుంబ సభ్యులు**

టీడీపీ అధినేత చంద్రబాబును రాజమహేంద్రవరం జైలులో ఆయన కుటుంబ సభ్యులు కలిశారు. భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మణి.. చంద్రబాబును కలిశారు. 30 నిమిషాల పాటు మాట్లాడేందుకు ములాఖత్ తీసుకున్నారు.



## ఢిల్లీ పర్యటనకు సీఎం జగన్

ప్రధాని మోడీ, అమిత్ షాలతో భేటీ

వచ్చే వారమే అసెంబ్లీ సమావేశాలు

**అమరావతి, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** సీఎం జగన్ బుధవారం ఢిల్లీ వెళుతున్నారు. అక్కడ ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలను కలుస్తారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో జగన్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన తిరిగి వచ్చాక వచ్చే వారంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నారు. వినాయక చవితి తర్వాత అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఈ మేరకు ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు ప్రకటన చేశారు. అసెంబ్లీలో చర్చించబోయే అంశాలు ఏమిటి అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు వ్యవహారంతో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. లండన్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్.. పార్టీ ముఖ్యనేతలు, ఉన్నతాధికారులతో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో తాజా పరిణామాలు, ..మిగతా 2లో



### సాంకేతిక సమస్య కొలిక్కి..

ఎట్టకేలకు భారత్ వీడిన కెనడా ప్రధాని 2

కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ వీడ్కోలు




## తెలుగు రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు?..

వారం తర్వాతే క్లారిటీ!

**అమరావతి/హైదరాబాద్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** ఈ ఏడాది చివర్లో జరగనున్న అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు మరో నాలుగైదు నెలలు వాయిదా పడతాయా? వచ్చే ఏడాది ఏప్రిల్ మే నెలల్లో జరగనున్న లోక్ సభ ఎన్నికలతో పాటు ఈ అయిదు రాష్ట్రాల ఎన్నికలు నిర్వహిస్తారా? డిసెంబరులో జరగాల్సి ఉన్న తెలంగాణా ఎన్నికలు కూడా అప్పుడే జరుగుతాయా? దీనికి సంబంధించి ఈ నెల 18 నుండి 22 వరకు జరగబోయే పార్లమెంటుప్రత్యేక సమావేశాల్లో క్లారిటీ వస్తుందని రాజకీయ పండితులు అంటున్నారు. అంటే రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకే సారి ఎన్నికలు జరిగే అవకాశాలున్నట్లే. తెలంగాణా అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది డిసెంబరులో జరగనున్నాయని ఇంతవరకు అందరూ ..మిగతా 2లో

### స్కామ్ జరిగిందంటూ బాబు అరెస్టు దారుణం

మేము కుదుర్చుకున్న ఒప్పందంలో ఎలాంటి స్కామ్ లేదు: డిజైన్ టెక్ ఎండీ




2


**మంచిమాట**

మనిషిలో ప్రేమ ఆకాశమంత ఉంటే సరిపోదు, అణువంత అర్థం చేసుకునే మనసు కూడా ఉండాలి. అలాగే సముద్రమంత సంపద ఉంటే సరిపోదు, సమయానికి సాయం చేసే గుణం కూడా ఉండాలి.

**శుభోదయం**


## సెంట్రల్ జైల్ అంటేనే పటిష్టమైన భద్రతా ప్రదేశం

బేసిక్ లా తెలియని వారే అలా మాట్లాడతారు : ఏఏజీ పొన్నవోలు

**విజయవాడ, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** చంద్రబాబును అరెస్ట్ చేసిన 24 గంటల్లోనే కోర్టులో ప్రవేశపెట్టామని ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి అన్నారు. చంద్రబాబు హౌజ్ కస్టడీ పిటిషన్‌ను ఏసీబీ ..మిగతా 2లో






### అక్షయ గోల్డ్ కుంభకోణంపై ఈడీ ఛార్జిషీట్

2

## సత్యాన్ని చంపి.. ధర్మాన్ని చెరపట్టామని సంబరాలు చేసుకుంటున్నారు: లోకేశ్

రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): సత్యాన్ని చంపేసి.. ధర్మాన్ని చెరపట్టామని వైసీపీ కాలకేయులు సంబరాలు చేసుకుంటున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. అంతిమంగా గెలిచేది సత్యమేనన్నారు. మనం కాపాడిన ధర్మమే మనల్ని కాపాడుతుందన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రగతి ప్రదాత చంద్రబాబు అక్రమ అరెస్టుని నిరసిస్తూ చేపట్టిన సామూహిక నిరాహారదీక్షలపై సైకో జగన్ సర్కారు విరుచుకుపడిందని మండిపడ్డారు. శ్రీకాళహస్తిలో శాంతియుతంగా దీక్ష చేపట్టిన వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయడం నియంతృత్వమని దుయ్యబట్టారు. కుప్పం, గుడిపల్లిలోనూ టీడీపీ కేడర్‌పై తప్పుడు కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ అధినేత చంద్రబాబుకి సంఘీభావం ప్రకటిస్తున్నవారిపై సైకో జగన్ సర్కార్ అప్రకటిత యుద్ధం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాదిమంది ప్రజల ఆశీస్సులతో చంద్రబాబును కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. కోపతాపాలు వద్దు సంయమనం పాటించండి.. తెలుగుదేశం పార్టీ మీ వెనుక ఉందని శ్రేణులకు భరోసా ఇచ్చారు.

## సాంకేతిక సమస్య కొలిక్కి..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 : జీ20 సదస్సు కోసం భారత్ వచ్చిన కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో.. తన విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఇక్కడే చిక్కుకుపోయారు. ఆ సాంకేతిక లోపాన్ని సరిదిద్దినట్లు కెనడా ప్రధాన మంత్రి కార్యాలయం మంగళవారం వెల్లడించింది. దాంతో ఈ మధ్యాహ్నం ఆయన భారత్ వీడారు. ఆయనకు కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ వీడ్కోలు పలికారు. 'కేంద్ర ప్రభుత్వం తరపున కెనడా ప్రధానికి విమానాశ్రయంలో వీడ్కోలు పలికాను. జీ20 సదస్సుకు హాజరైనందుకు కృతజ్ఞతలు తెలియజేశాను' అని మంత్రి వెల్లడించారు. దీనికిముందు ప్రధానమంత్రి విమానానికి తలెత్తిన సాంకేతిక లోపం పరిష్కారమైనట్లు కెనడా పీఎంఒ ప్రెస్ సెక్రటరీ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఒకవైపు ట్రూడోను తీసుకెళ్లడానికి మరో విమానం భారత్కు వస్తోన్న తరుణంలో.. ఈ సమస్య కొలిక్కి రావడం గమనార్హం. కెనడాలో ఖలిస్థానీ సానుభూతిపరుల ఆందోళనలపై భారత్ అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ.. ట్రూడో ప్రభుత్వం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే జీ20 సదస్సుకు వచ్చిన ట్రూడో పర్యటన సాంతం అసౌకర్యంగానే కనిపించారు. ఈ సమయంలో ఆయన్ను తన విమానమే ఇబ్బందిపెట్టేసింది. దాంతో ఆదివారం సాయంత్రమే భారత్ వీడాల్సిన ఆయన.. రెండు రోజుల తర్వాత వెళ్లిపోయారు.

## భయపెడుతున్న నిఫా వైరస్

కేరళ, సెప్టెంబర్ 12 : ప్రమాదకరమైన నిఫా వైరస్ దేశంలో మరోసారి కలకలం రేపుతోంది. కేరళ రాష్ట్రం కోజికోడ్‌లో జ్వరం కారణంగా రెండు అసహజ మరణాలు సంభవించాయి. దీంతో కేరళ ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఈ మరణాలకు నిఫా వైరస్ ఇన్ఫెక్షన్ కారణమని ఆరోగ్య శాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కోజికోడ్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఈ ఇద్దరూ మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ముగ్గురు చిన్నారులతో సహా మొత్తం నలుగురు రోగులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వారు తెలిపారు. చనిపోయిన వారిలో ఒకరి బంధువు 22 ఏళ్ల వ్యక్తి ప్రస్తుతం ఆసుపత్రిలోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 4, 9 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు పిల్లలు, 10 నెలల శిశువు కూడా ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు. మృతి చెందిన ఇద్దరి నమూనాలను పూణేలోని ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. ఆ ఫలితాలు మంగళవారం సాయంత్రానికి వస్తాయని పేర్కొన్నారు. మరోవైపు నిఫా వైరస్ అనుమానంతో రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఆ శాఖ మంత్రి వీణా జార్జ్ సోమవారం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. కాగా దక్షిణ భారతదేశంలో తొలిసారి నిఫా వైరస్ కేసు మే 19, 2018లో కోజికోడ్ జిల్లాలోనే బయటపడింది. ఈ వైరస్ కారణంగా 2018, 2021లో మరణాలు నమోదయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. జంతువుల నుండి ప్రజలకు ఈ వైరస్ వ్యాపిస్తుంది. కలుషితమైన ఆహారం, ఈ వ్యాధి బారినపడిన వారి నుంచి ఇది నేరుగా మరో వ్యక్తికి సంక్రమిస్తుంది. ఈ వైరస్ లక్షణాలు తొందరగా బయటపడవు. ఈ వైరస్ కొందరిలో మెదడువాపుకు కారణమవుతుంది. ఒకసారి ఈ వైరస్ ఒంట్లోకి ప్రవేశించాక సాధారణంగా సగటున తొమ్మిది రోజుల్లో లేదా 4నుంచి 15 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి.

## మా ఆయన భద్రతపై భయంగా ఉంది: భువనేశ్వరి

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమని ఆయన ఎప్పుడూ అనేవారు. ప్రజల హక్కుల కోసమే పోరాటం చేస్తున్నారు. తాను బాగున్నానని.. ఎవరూ భయపడ వద్దని చంద్రబాబు చెప్పారు. మా కుటుంబం ఎప్పుడూ ప్రజలు, క్యాడర్ కోసం నిలుస్తుంది. ఎన్టీఆర్ పెట్టిన పార్టీ ఇది.. ఏమీ కాదు. మన రాష్ట్రం.. దేశంలో నెంబర్‌వన్‌గా ఉండాలని అనేవారు. మా కుటుంబ సభ్యులకు ఇది చాలా కష్టకాలం. రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబుకు అండగా ఉండాలి అని భువనేశ్వరి కోరారు. చంద్రబాబు నిర్మించిన భవనంలోనే ఆయన్ను తీసుకెళ్లి పెట్టారు. చంద్రబాబును వీడి బయటకు వస్తుంటే నా మనసు చలించింది. ఆయన కోసం నా ఆత్మ వదిలేసి వచ్చా. ఇలాంటి పరిస్థితులు వస్తాయని ఊహించలేదు. చంద్రబాబు ఆరోగ్యం బాగానే ఉంది.. ధైర్యంగా ఉన్నారు. చన్నీళ్ల స్నానం చేయాల్సి వస్తోంది. ఈ పరిస్థితి చాలా దారుణం. ఇది మాకు ఒక సవాల్' అంటూ భువనేశ్వరి కన్నీటి పర్యంతమయ్యారు.

## గన్నవరం ఎయిర్‌పోర్టులో సీఎంకు ఘనస్వాగతం



విజయవాడ, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి లండన్ పర్యటన ముగించుకుని గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గన్నవరం ఎయిర్‌పోర్టులో సీఎం వైయస్ జగన్‌కు మంత్రులు, అధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఘన స్వాగతం పలికారు. సీఎంకు స్వాగతం పలికిన వారిలో ఉప ముఖ్యమంత్రి (పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ) బూడి ముత్యాలనాయుడు, మంత్రులు జోగి రమేష్, కారుమూరి నాగేశ్వరరావు, పినిపే విశ్వరూప్, సీఎస్ డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి, డీజీపీ కే.వీ.రాజేంద్రనాథ్ రెడ్డి, పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# ఇలాంటివి ఎన్నో చూశాం..
# భయపడే ప్రసక్తే లేదు..!



మంగళగిరి, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): కేవలం రాజకీయ కక్షలో భాగంగానే... ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును అరెస్టు చేశారని హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో పరాజయం తప్పదన్న భయంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబును 16 రోజులైనా జైలులో పెట్టాలన్నదే జగన్ కుట్ర అని బాలకృష్ణ తెలిపారు. రాష్ట్రం భవిష్యత్ కోసం ప్రతిఒక్కరూ ఉద్యమించాల్సిన తరుణం ఇదే అని చెప్పారు. కేసులకు భయపడే ప్రసక్తే లేదన్న బాలయ్య... 'నేనొస్తున్నా... ఎవరూ భయపడాల్సిన పనిలేదు' అని అన్నారు. తెలుగువాడి సత్తా, పౌరుషాన్ని చూపెడదామని పిలుపునిచ్చారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికి వస్తారు.. ఇంకా బాలయ్య ఏమన్నారంటే.. 'జగన్‌పై ఈడీ సహా అనేక కేసులున్నాయి.. బెయిన్‌పై బయట తిరుగుతున్నారు. ఎన్నికల్లో పరాజయం తప్పదన్న భయంతోనే ఇలాంటి చర్యలు.. జగన్ 16 నెలలు జైలులో ఉండి వచ్చారు. చంద్రబాబును 16 రోజులైనా జైలులో పెట్టాలని జగన్ కుట్ర' అని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ముందుగా గుజరాత్లో ప్రారంభించారన్న బాలకృష్ణ.. సీఎం కేవలం పాలసీ మేకర్.. అధికారులే అమలు చేస్తారు అని తెలిపారు. అజేయ కల్లం ప్రతిపాదిస్తే.. ప్రేమచంద్రారెడ్డి అమలు చేశారని వివరించారు. ప్రభుత్వం రూ.370 కోట్లు ఖర్చు చేసి 2.13 లక్షల మందికి శిక్షణ ఇచ్చిందని తెలిపారు. డిజైన్ టెక్ సంస్థకు జగన్ ప్రభుత్వం అభినందన లేఖ ఇచ్చిందని చెప్పారు. జగన్.. ఒక్కరికైనా ఉద్యోగం ఇచ్చారా? అని బాలకృష్ణ ప్రశ్నించారు. ఇలాంటివి ఎన్నో చూశాం.. ఎవరికీ భయపడే ప్రసక్తే లేదన్న ఆయన.. న్యాయ పోరాటం కొనసాగిస్తామని, చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటపడతారని చెప్పారు. యువతను గంజాయి మత్తులో ముంచారు.. జగన్.. ఉన్న సంస్థలు విధ్వంసం చేసి యువతను గంజాయికి బానిస చేశారని బాలకృష్ణ మండిపడ్డారు. జగన్ చేసే కుట్రలన్నీ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు గాలికబుర్లు చెబుతున్నారు.. పీల్చే గాలిపై కూడా పన్నులు వేస్తారు.. ప్రజలు అనుభవించింది చాలు.. మార్పుకోసం సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. మొరిగితే పట్టించుకోను.. అతిక్రమిస్తే ఉపేక్షించను అని ఈ ప్రభుత్వాన్ని ఉద్దేశించి బాలకృష్ణ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. రాష్ట్రం కోసం ప్రతిఒక్కరూ ఉద్యమించాల్సిన సమయమిది.. చంద్రబాబుకు సానుభూతి తెలిపిన ప్రతిఒక్కరినీ కలుస్తాం అని స్పష్టం చేశారు. తెలుగువాడి సత్తా, పౌరుషాన్ని చూపెడదాం అని అన్నారు. అవినీతి జరిగిందని సృష్టించి చంద్రబాబును అరెస్టు చేశారు.. ఎలాంటి ఆధారాలు లేకుండా కక్షసాధింపుతోనే కుట్ర చేశారు.. ప్రతిపక్షాలపై కక్షసాధింపులే లక్ష్యంగా జగన్ పనిచేస్తున్నారని బాలకృష్ణ అన్నారు. జగన్ జైలుకు వెళ్లొచ్చారని అందరినీ పంపాలని ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. పేద విద్యార్థుల కోసం చంద్రబాబు ఎన్నో విద్యాసంస్థలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. అందరూ ధైర్యంగా ఉండాలి.. హిందూపురంలో 1,200 మందికి ఉద్యోగాలు ఇచ్చాం.. వేలమంది యువతకు ఉపాధి కల్పించిన సంగతి మరిచారా?.. అవీనితి జరిగితే ఆధారాలు చూపించాలి కదా? అని బాలకృష్ణ ప్రశ్నించారు. అవినీతి జరిగితే ఛార్జిషీట్ ఎందుకు వేయలేదన్న బాలకృష్ణ.. రాజకీయ కక్షసాధింపులు తప్ప ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదని పేర్కొన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు అరెస్ట్ తో ఆవేదనకు గురైన ఓ మహిళ బాలకృష్ణను పట్టుకొని బోరున విలపించింది. అందరూ ధైర్యంగా ఉండాలని బాలకృష్ణ ఆమెను ఓదార్చారు. అంతిమంగా న్యాయం.. ధర్మమే గెలుస్తుందని బాలకృష్ణ స్పష్టం చేశారు.

# జైల్లోనే బాబు

విజయవాడ, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో అరెస్టయిన ప్రధాన ముద్దాయి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి ఏసీబీ కోర్టులో ఊరట దక్కలేదు. ఆయన తరపున దాఖలైన హౌజ్ రిమాండ్ కస్టడీ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు మంగళవారం సాయంత్రం కొట్టేసింది. ఏపీ సీఐడీ వాదనతో ఏకీభవించిన కోర్టు.. జైల్లోనే ఆయనకు భద్రత ఉంటుందని స్పష్టంగా పేర్కొంటూ హౌజ్ రిమాండ్ పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్లు తీర్పునిచ్చింది. ఇంటి కంటే జైలు వద్దే భద్రత ఎక్కువ అని భావిస్తున్నట్టు న్యాయమూర్తి పేర్కొన్నారు. ఎన్ఎస్జీ ప్రొటెక్ట్ చేసే వ్యక్తిగా ఓ ఇంటి వద్ద ఆ స్థాయి భద్రత కల్పించలేమని పేర్కొంటూ హౌస్ రిమాండ్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. హౌస్ రిమాండ్ పిటిషన్‌పై పిటిషనర్ చేసిన వాదలపై సంతృప్తి చెందలేదని న్యాయమూర్తి స్పష్టం చేశారు. రిమాండ్ రిపోర్టులో దాఖలు చేసిన పత్రాలు ఇవ్వాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోరారు. అరెస్టు సమయంలో కాల్ రికార్డులను భద్రపర్చాలని మరోమారు చంద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టును కోరారు. పిటిషన్‌పై సోమవారం, మంగళవారం సుదీర్ఘ వాదనలు కొనసాగాయి. చంద్రబాబు ఆరోగ్యం బాగానే ఉందని, జైల్లో పూర్తి స్థాయి భద్రత కల్పించామని అదనపు ఏజీ న్యాయస్థానానికి తెలిపారు. జైల్లోనే కాకుండా పరిసర ప్రాంతాల్లోనూ పోలీసు భద్రత ఉన్నట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 24 గంటలూ పోలీసులు విధుల్లోనే ఉంటున్నారని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే వైద్య సదుపాయం కూడా ఏర్పాటు చేశామని అన్నారు. రాజమహేంద్ర కేంద్రకారాగారంలో 50 అడుగుల ఎత్తైన గోడలు ఉన్నాయని అదనపు ఏజీ కోర్టుకు తెలిపారు. ఆర్థిక నేరాల్లో సాక్ష్యాలను ప్రభావం చేసే అవకాశం ఉండటం వల్ల.. చంద్రబాబును హౌస్ రిమాండ్‌కు అనుమతించవద్దని న్యాయస్థానాన్ని కోరారు. చంద్రబాబు తరపున సుప్రీం కోర్టు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. ఆయనకు జైలులో ప్రమాదం పొంచి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కరుడుగట్టిన నేరస్థులు, ఆయుధాలు వాడిన నేరస్థులు అదే జైల్లో ఉన్నారని, చంద్రబాబుకు ముప్పు ఉన్న నేపథ్యంలోనే ఎన్ఎస్జీ భద్రత కల్పించారని లూథ్రా కోర్టుకు తెలిపారు. కేంద్రం కల్పించిన సెక్యూరిటీకి సంబంధించిన అంశంపై ఏపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేందుకు అవకాశం లేదని కోర్టుకు విన్నవించారు. హౌస్ రిమాండ్‌కు సంబంధించి గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును లూథ్రా వివరించారు. ఇందుకు గౌతం నవలాఖ కేసును ఉదహరించారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి చంద్రబాబు హౌస్ రిమాండ్ పిటిషన్‌ను తిరస్కరిస్తూ తీర్పు వెలువరించారు.

రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబుకు ముప్పు లేదని.. ఆయన పూర్తి భద్రతలో ఉన్నారని.. జైలులో ప్రత్యేక గది, ఇంటి భోజనం, మందులు, వ్యక్తిగత సహాయకుడిని కల్పించామని, చంద్రబాబు బయట ఉంటే సాక్షులని ప్రభావితం చేసే అవకాశముందని.. గృహ నిర్బంధం పిటిషన్‌కి విచారణ అర్హత లేదని.. పిటిషన్ తిరస్కరించాలని సీఐడీ తరపున గట్టి వాదనలు వినిపించారు సుధాకర్ రెడ్డి. ఇరు వర్గాల వాదనలు విన్న విజయవాడ ఏసీబీ న్యాయమూర్తి.. సీఐడీ వాదనలతోనే ఏకీభవించారు. చంద్రబాబు హౌజ్ కస్టడీ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తీర్పు ఇచ్చారు.

**నేడు హైకోర్టులో విచారణ**

ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్మెంట్ మార్పు కేసులో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో నేడు విచారణ జరగనుంది. ఇప్పటికే బెయిల్ కోసం చంద్రబాబు తరపు న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేశారు. నేడు ఉదయం పిటీషన్ విచారణకు రానుంది. నేడు హైకోర్టులో చంద్రబాబు లంచ్ మోషన్ పిటిషన్ విచారణకు రానుంది. రిమాండ్ ఉత్తర్వుల సస్పెన్షన్, ఎఫ్ఐఆర్ స్క్వాష్ కోసం చంద్రబాబు తరపు న్యాయవాదులు పిటిషన్ వేశారు. నేడు హైకోర్టులో 11వ నంబర్ కేస్‌గా పిటీషన్ లిస్ట్ అయింది.

# ఢిల్లీ పర్యటనకు సీఎం జగన్

(మొదటిపేజీ తరువాయి)

శాంతిభద్రతలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు జగన్ మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. చంద్రబాబు అరెస్టు, అదుపులోకి తీసుకునే క్రమంలో జరిగిన ప్రతి అంశాన్ని జగన్ దృష్టికి అధికారులు, పార్టీ కీలక నేతలు తీసుకెళ్లారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్ సీతారామాంజనేయులు, ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి, వైసీపీ పార్టీ కీలక నేతలు వైవీ సుబ్బారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహా ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సమయంలో సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన చీఫ్ విప్ ప్రసాదరాజు.. వచ్చే వారం అసెంబ్లీ సమావేశాలు జరగనున్నట్లు చెప్పారు. 13న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లబోతున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ వెళ్లనున్న జగన్.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశం అవుతారని తెలుస్తోంది. చంద్రబాబు అరెస్టు, జమిలీ ఎన్నికలకు కేంద్ర సర్కారు కసరత్తు వేళ.. జగన్ ఢిల్లీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్న నేపథ్యంలో.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు గత ప్రభుత్వ అవినీతిపై అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడాలని సీఎం జగన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. అలాగే అసెంబ్లీ జరిగినన్ని రోజులు రోజుకో స్జబెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు ముఖ్యమంత్రి. ప్రస్తుతం ప్రభుత్వ పని తీరు.. గత ప్రభుత్వం చేసిన అవినీతిపై అసెంబ్లీ సాక్షిగా ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. ఎన్నికలకు ముందు అసెంబ్లీ సమావేశాల్లో కీలక అంశాలపై చర్చ జరపాలని మంత్రులకు, చీఫ్ విప్‌లకు సీఎం ఆదేశించినట్లు సమాచారం. వారం రోజులపాటు నిర్వహించాలని అధికార పార్టీ భావించింది. కానీ, ఆ సమావేశాలను వారం నుంచి 10 రోజులకు పొడిగించాలా? లేదా తగ్గించడమా? అనేది ఏపీ ప్రభుత్వం బిజినెస్ అడ్వైజరీ కమిటీ నిర్ణయించనుంది. ఈ భేటీకి ముందే ఏపీ మంత్రివర్గం సమావేశం కానుంది. ఇందులో పలు నిర్ణయాలు తీసుకుంటుంది. సెప్టెంబర్ 15న సచివాలయంలో కేబినెట్ భేటీ జరగనుంది. సభలో ప్రవేశపెట్టబోయే బిల్లులపై ఈ సమావేశంలో చర్చిస్తారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రండి

తిరుమల, సెప్టెంబర్ 12(మనం న్యూస్): ఈనెల 18వ తేదీ నుండి 26 వతేదీ వరకు జరిగే తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, టీటీడీ ఈవో ఎ.వి.ధర్మారెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆహ్వానించారు. తాడేపల్లి లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం వారు ముఖ్యమంత్రిని కలసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రిని చైర్మన్ కరుణాకరరెడ్డి శాలువతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# తెలుగు రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు?..

(మొదటిపేజీ తరువాయి)

భావిస్తున్నారు. వచ్చే అక్టోబరు రెండో వారంలో కానీ మూడో వారంలో కానీ ఎన్నికల నగారా మోగుతుందని అంచనా వేస్తున్నారు. తెలంగాణాతో పాటే రాజస్థాన్, మధ్యప్రదేశ్, మిజోరం, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలకూ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. తెలంగాణాకు డిసెంబరులో ఎన్నికలు జరగాలంటే అక్టోబరు 10 లోపు నోటిఫికేషన్ విడుదల కావాలి. 2024 ఏప్రిల్ మే నెలల్లో ఆంధ్ర ప్రదేశ్ సహా మరో మూడు రాష్ట్రాల ఎన్నికలతో పాటే ఈ డిసెంబరులో ఎన్నికలు జరగాల్సి ఉన్న 5 రాష్ట్రాల ఎన్నికలు జరిగే అవకాశం ఉందన్నది తాజాగా వస్తోన్న ప్రచారం. జమిలి ఎన్నికల కోసం ప్రయత్నాలు చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికల బిల్లును ఆమోదించుకోవడం కోసమే ఈ నెల 18 నుండి అయిదు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తోందని ప్రచారం జరుగుతోంది. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై అధ్యయనానికి మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో ఇప్పటికే ఓ కమిటీని ఏర్పాటు చేశారు కూడా. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ వర్గాల నుండి కేటీయార్ కు ఏదైనా సమాచారం అంది ఉండచ్చని భావిస్తున్నారు. 2024 ఏప్రిల్‌లో ఎన్నికలు జరగాల్సి ఉన్న ఆంధ్ర ప్రదేశ్, సిక్కిం, ఒడిశా, అరుణాచల ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటే తెలంగాణా, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, మిజోరం ఎన్నికలు కూడా జరుగుతాయని అనుమానిస్తున్నారు. అంటే 9 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటే లోక్ సభ ఎన్నికలు ఉంటాయన్నది రాజకీయ పండితుల జోస్యం. 2014లో రాష్ట్ర విభజన జరిగిన వెంటనే ఏపీ తెలంగాణాలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే నాలుగేళ్ల తర్వాత కేసీఆర్ అసెంబ్లీని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. ఆ విధంగా 2019 ఏప్రిల్‌లో జరగాల్సిన తెలంగాణా ఎన్నికలు 2018 డిసెంబరులో జరిగాయి. షెడ్యూలు ప్రకారం ఈ ఏడాది డిసెంబరులో ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. జమిలి ఎన్నికల ఆలోచన దృష్ట్యా ఈ సారి తెలంగాణా ఎన్నికలు షెడ్యూలు కన్నా నాలుగైదు నెలలు ఆలస్యం అయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం కూడా దీనికి ఏర్పాట్లు చేస్తోన్నట్లు ప్రచారం జరుగుతోంది.

## అక్షయ గోల్డ్ కుంభకోణంపై ఈడీ ఛార్జిషీట్

విశాఖపట్నం, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): అక్షయ గోల్డ్ కుంభకోణానికి సంబంధించి విశాఖపట్నం ఎంఎస్జే కోర్టులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. అక్షయగోల్డ్ డైరెక్టర్లు భోగి సుబ్రహ్మణ్యం, దేవకి హరనాథ్ బాబు, ఎం.సుధాకర్ రావుపై ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్ను విశాఖ కోర్టు విచారణకు స్వీకరించింది. ఏపీ, తెలంగాణ, ఒడిశా కేసుల ఆధారంగా ఈడీ విచారణ చేపట్టింది. ఇప్పటికే రూ.268.24 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. భారతీయ రిజర్వు బ్యాంకు, సెబీ నుంచి అనుమతి లేకుండానే అక్షయ గోల్డ్ సంస్థ ప్రజల నుంచి పెద్ద ఎత్తున డిపాజిట్లు స్వీకరించి మోసం చేసిందని ఈడీ విచారణలో వెల్లడైంది. దీనికి సంబంధించి అక్షయగోల్డ్ ప్రమోటర్లు, డైరెక్టర్లు భోగి సుబ్రమణ్యం, దేవకి హరనాథ్బాబు, ఎం.సుధాకర్రావు తదితరులపై 2012 ఏప్రిల్ 9న ఒంగోలు మొదటి పట్టణ పోలీస్ స్టేషన్లో వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. వేర్వేరు పోలీస్ స్టేషన్ల పరిధిలోనూ నమోదైన 26 ఎఫ్ఐఆర్లను విచారించిన సీఐడీ, వాటన్నింటికీ సంబంధించిన ఛార్జిషీట్లు దాఖలు చేసింది. ఇదే సంస్థపై ఒడిశాలో సీబీఐ కేసు నమోదు చేయగా ఈడీ విచారణ చేపట్టింది. సుమారు 10 రాష్ట్రాల్లో 19.17లక్షల మంది పెట్టుబడిదారుల నుంచి వివిధ పథకాల ద్వారా రూ.857 కోట్లను అక్షయ గోల్డ్ వసూలు చేసినట్లు గుర్తించింది. ఇందులో రూ.384 కోట్లు తిరిగి చెల్లించడంలో విఫలమైంది.

## స్కామ్ జరిగిందంటూ బాబు అరెస్టు దారుణం

అమరావతి, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో మేము కుదుర్చుకున్న ఒప్పందంలో ఎలాంటి స్కామ్ లేదని డిజైన్ టెక్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ వికాస్ ఖాన్ విల్కర్ స్పష్టం చేశారు. ఈ కార్పొరేషన్‌లో స్కామ్ జరిగిందంటూ ఏపీ మాజీ సీఎం చంద్రబాబును అరెస్టు చేయడం దురదృష్టకరమన్నారు. ఈ మొత్తం వ్యవహారాన్ని వివరిస్తూ కంపెనీ తరపున ఆయన ఓ వీడియో విడుదల చేశారు. ఏపీ ప్రభుత్వంతో తాము కుదుర్చుకున్న ఒప్పందం మేరకు రూ.371కోట్ల విలువైన సామగ్రిని సరఫరా చేశామని స్పష్టం చేశారు. తాము సరఫరా చేసిన మొత్తం ఎక్విప్‌మెంట్‌కు సంబంధించిన డేటాను ఆయన వీడియోలో వివరించారు. ఏ పరికరాలు నాసిరకంగా ఉన్నా, బాగా లేకున్నా లేదా రిపేరు వచ్చినా.. వాటి పూచికత్తు తాము తీసుకున్నామని, దానికి సంబంధించి ఒప్పందంలో షరతు ఉందని వివరించారు. ఇందులో జీఎస్టీ స్కామ్ ఉందని వస్తున్న ఆరోపణలు కూడా నిజం కాదన్నారు. ఇది సర్వీస్ ట్యాక్స్‌కు సంబంధించిన అంశమ ని, అది కూడా తమ వెండర్లకు చెందిన వ్యవహారమని పేర్కొన్నారు. ఏపీ దర్యాప్తు సంస్థలు ఈ స్కాంను సంబంధించి తమను సంప్రదించలేదని స్పష్టం చేశారు. ఆడిటర్లను పంపిస్తే పూర్తి లెక్కలు చూపుతామని ఖాన్విల్కర్ వివరించారు.

## సెంట్రల్ జైల్ అంటేనే పటిష్టమైన భద్రతా ప్రదేశం

(మొదటిపేజీ తరువాయి)

కోర్టు కొట్టేసింది. తీర్పు అనంతరం ఏఏజీ పొన్నవోలు.. మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు రిమాండ్‌పై ఆయన తరపు న్యాయ వాదులు తీవ్రమైన వాదనలు వినిపించారు. సీఆర్.పీఎస్ చట్టంలో రెండు కస్టడీ పిటిషన్లే ఉన్నాయి. ఒకటి పోలీస్ కస్టడీ, రెండవది జ్యుడీషియల్ కస్టడీ. హౌస్ కస్టడీ పిటిషన్ అనేది లేదు అని ఆయన స్పష్టం చేశారు. రాజమండ్రి సెంట్రలో జైలులో భద్రత లేదని వారి ఆరోపణ. చంద్రబాబు జైల్లో ఉన్న ప్రాంతం ఒక కోటలా మారింది. ప్రత్యేకంగా ఒక బ్యారెక్కును కేటాయించారు. 24/7 గంటలూ సీసీ కెమెరాల నిఘా, వైద్యులు అందుబాటులో ఉన్నారు. చంద్రబాబు భద్రత ప్రభుత్వం తన బాధ్యతగా తీసుకుంది. సెంట్రల్ జైల్ అంటేనే పటిష్టమైన భద్రతా ప్రదేశం. ప్రైవేట్ గృహంలో ఉంటేనే భద్రత ఉండదు.. అక్కడ ఏదైనా జరగొచ్చు. అదే జైల్లో ఉంటే ఎలాంటి భద్రతా పరమైన సమస్యా ఉండదు. జైల్లో ఫలానాది లేదని చెప్పమనండి.. ప్రభుత్వం సదుపాయాలు కల్పిస్తుంది. ఎఫ్ఐఆర్లో చంద్రబాబు పేరు లేదనే వాదన సరైనది కాదు. బేసిక్ లా తెలియని వారు.. చట్టంపై అవగాహన లేని వారు చెప్పే మాటలే ఇవి అని ఏఏజీ పేర్కొన్నారు. ఎంక్వైరీలో పేరు ఉందా లేదా అనేదే ముఖ్యం. తనను ఉదయం 6 గంటలకే అరెస్ట్ చేశారని చంద్రబాబే కోర్టులో అంగీకరించారు. చంద్రబాబు ఇటీవల పోలీసులకు వర్క్ ఫ్రమ్ హోం ఇస్తానన్నారు. ఇప్పుడు తన అరెస్ట్ కేసులో హౌస్ కస్టడీ పిటిషన్ కోరడం ద్వారా ఖైదీలకు 'వర్క్ ఫ్రమ్ హోం' అనే మెసేజ్‌ను ఇచ్చినట్లుంది. చంద్రబాబును ఐదురోజుల పాటు కస్టడీకి కోరుతూ పిటిషన్ వేశాం. నేడు చంద్రబాబు తరపు న్యాయవాదులు కౌంటర్ వేసే అవకాశం ఉంది అని ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి అన్నారు.

## బంగారుపాలెం మెయిన్ రోడ్‌లో శ్రీకృష్ణుడు ఊరేగింపు



బంగారుపాళ్యం, సెప్టెంబర్ 12, మనం న్యూస్: బంగారుపాలెం మండలంలోని గత నాలుగు రోజులుగా శ్రీకృష్ణ అష్టమి సందర్భంగా 2. గంటలకు మంగళవారం రోజునరాజా వీధి శ్రీకృష్ణ అష్టమి సందర్భంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం భక్తులు మేళతాళాలతో కోలాటాలతో ఆ దేవదేవుడైన శ్రీకృష్ణుడు రాజా వీధి. మెయిన్ రోడ్డు. శాంతి నగరం. ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అష్టమి సందర్భంగా మహిళా భక్తులు శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు అభిషేకంచారు. మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో దేవదేవుడైన శ్రీకృష్ణునికి పూజల నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు భక్తులతో పాటు ధనంజ రావు. లత. బాబు. రవి పలువురు భక్తులు పాల్గొన్నారు.

## రూ.11 లక్షల విలువ గల ఎర్రచందనం స్వాధీనం

- అటవీశాఖ అదుపులో నిందితుడు




చిన్నగొట్టిగల్లు, సెప్టెంబర్ 12, మనం న్యూస్: భాకరాపేట చామల రేంజ్ అటవీ శాఖ అధికారి దత్తాత్రేయకు అందిన ముందస్తు సమాచారం మేరకు అప్రమత్తమైన సిబ్బంది గాలింపు చర్యలు చేపటడంతో ముద్దాయితోపాటు ఎర్రచందనంను స్వాధీనం చేసుకున్నారు. వివరాలు మేరకు ఇలా ఉన్నాయి. ఎర్రవారిపాలెం మండలం, ఎలమంద నెరబైలు అటవీ సెక్షన్ సిబ్బంది మరియు ప్రొటెక్షన్ వాచర్లు సోమవారం రాత్రి 7 గంటలకు తలకోన బీట్ కాటుక కనుమ ప్రదేశంలో కూంబింగ్లు చేపడుతుండగా ఎర్రచందనం దుంగలను మోస్తున్న స్మగ్లర్లు పొదల చాటున పారిపోయారు. 310 కేజీల బరువు గల 9ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు తిరువన్నామలైకు చెందిన రామనాథన్ పరుశురామన్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ముద్దాయిని తిరుపతి ప్రత్యేక ఎర్రచందనం కోర్టు కు తరలించారు. స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం విలువ సుమారు 11 లక్షల వరకు ఉంటుందన్నారు. ఈ దాడిలో ఎఫ్ ఎస్ ఓ సలావుద్దీన్ ఎఫ్ బి ఓ లు ప్రదీప్, రాజేష్,నిఖిల్ డ్రైవర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలలో తెలుగు తమ్ముళ్ల ప్రత్యేక పూజా కార్యక్రమాలు



శాంతిపురం, సెప్టెంబర్ 12, మనం న్యూస్: తెలుగుదేశం పార్టీకి నారా చంద్రబాబు నాయుడు కు మరియు లోకేష్ పట్ల ప్రజల్లో రోజు రోజుకీ పెరుగుతున్న ప్రజా ఆదరణను చూసి ఓర్వలేని ఈ సైకో జగన్ ప్రభుత్వం తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ అరెస్ట్ చేయడం దారుణమని తెలుగుదేశం పార్టీ నేతలు పేర్కొన్నారు. మండలంలోని 23 పంచాయితీలలో తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు మరియు చంద్రబాబు నాయుడు అభిమానులు వారి వారి గ్రామాలలోని దేవాలయాలలో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారా చంద్రబాబు నాయుడు ఈ వయస్సులో కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా శ్రేయస్సు కోసం కష్ట పడుతుంటే ఈ సైకో ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులను దేవుడికి విన్నవించుకొంటూ ఆయనకు సంపూర్ణ ఆరోగ్యాన్ని మనో ధైర్యాన్ని ప్రసాదించాలని తొందరలోనే ఈ తప్పుడు కేసు నుండి బయట పడాలని దేవుళ్ళను తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ ప్రార్థించారు. నేడు ఉదయం 9 గంటల నుండి శాంతిపురం మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష చేపట్టనున్నట్టు తెలుగుదేశం పార్టీ నేతలు తెలిపారు.

## బాలికల హాస్టల్‌కు మంచినీటి సదుపాయం




తొట్టంబేడు, సెప్టెంబర్ 12, మనం న్యూస్: మండలంలోని సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న బాలికల ఎస్సీ హాస్టల్ నందు మంచి నీటి వసతి సదుపాయం లేదని నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కి విద్యార్థులు తెలియజేయడంతో యుద్ధ ప్రాతిపదికన విద్యార్థులకు మంచినీటి వసతి కల్పించాలని తొట్టంబేడు మండల ఇంచార్జ్ శ్రీపవిత్ర రెడ్డికి ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేయడంతో వెంటనే ఆమె విద్యార్థులకు కావాల్సిన మంచి నీటి వసతి సౌకర్యం,వాటర్ ట్యాంక్ ను వారికి ఏర్పాటు చేసి విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందించేలా అధికారులు ఎల్లవేళలా కృషి చేయాలని అధికారులు కోరారు.తమకు మంచినీటి వసతి మరియు వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడంపై హాస్టల్ విద్యార్థులు పవిత్ర రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల కన్వీనర్ ఉన్నం వాసుదేవ్ నాయుడు, సర్పంచ్ సుబ్బయ్య, రాజ్ ప్రకాష్,మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా

- జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి




తిరుపతిటౌన్, సెప్టెంబర్ 12, మనం న్యూస్: ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024 తయారీకి అన్ని విధాలా చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి తెలిపారు. మంగళవారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి విజయవాడ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణకు సంబంధించి తొలగించబడిన ఓటర్ల జాబితా, ఇంటింటి వెరిఫికేషన్, ఎపిక్ కార్డుల ప్రింటింగ్, పంపిణీ తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు మరియు డి ఈఓ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, కలెక్టరేట్ వీడి యో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ తో పాటు, తిరుపతి ఈ ఆర్ ఓ శ్రీమతి హరిత, ఈఆర్ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీఈవో మాట్లాడుతూ, ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా కోసం తొలగించబడిన ఓటర్ల జా




బితా ఇంటింటి వెరిఫికేషన్ పురోగతిపై జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి వివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకుని దిశానిర్దేశం చేశారు. రాజకీయ పార్టీల సమావేశంలో లేవనెత్తిన అంశాలపై తీసుకున్న చర్యలు పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ఈ నెల 16 న రాష్ట్ర స్థాయిలో మొదటి ఎఫ్ ఎల్సి నిర్వహణ వర్క్ షాప్ ఉంటుందని జిల్లా కలెక్టర్లతో పాటు ఒక సీనియర్ సూపర్వైజరీ అధికారి హాజరు కావాల్సి ఉంటుందని సూచించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా వివరిస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ విధి విధానాల మేరకు జిల్లాలో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని రాష్ట్ర ఎన్నికల అధికారికి తెలిపారు. 6జనవరి2022 నుండి తొలగింపు ఓటర్ల జాబితా రీ వెరిఫికేషన్ మేరకు చనిపోయిన వారు 38337, పిఎస్ఈ, డిఎస్ఈ లు 54220 మరియు వేరే ప్రాంతానికి వెళ్లిన వారు 17894 వెరసి మొత్తం 110451 గా ఉందని, నిబంధనల మేరకు చర్యలు చేపట్టామని అన్నారు. పొలిటికల్ పార్టీల నుండి ఫిర్యాదులు 52,327 అందగా వెరిఫికేషన్ పూర్తి అయ్యింది అని, అందులోని ఓటర్ల వివరాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగిందనీ అందులో 13797 మంది చనిపోయిన వారు, డబుల్ ఎంట్రీలు 2023, పర్మనెంట్ షిఫ్ట్ అయినవారు 6890 ఉన్నారని అన్నారు. అనామలీస్ వెరిఫికేషన్ లో ఇంటి నంబర్‌కు సంబంధించి జంక్ క్యారక్టర్లు ఉన్న వాటిపై, ఒకే ఇంటి నంబర్‌పై పది ఓట్లు నమోదు తదితరాలను పూర్తి స్థాయిలో పరిశీలించి ఈ నెల 15 నాటికి పూర్తి చేస్తామని అన్నారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ఫిజికల్ వెరిఫికేషన్ గడువులోపు పూర్తి చేస్తామని అన్నారు. అలాగే జిల్లాలో 15ఏప్రిల్23 నాటికి ఫారమ్ 6, ఫారమ్-7, ఫారమ్-8 కింద అందిన క్లైమ్ లు, అభ్యంతరాలు వివిధ స్థాయిలలో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఇంటింటి సర్వే లో 1732797 మంది ఓటర్లకు గాను 26719 మంది ఓటరుగా నమోదు కాని వారిగా గుర్తించి ఓటరు నమోదుకు చర్యలు చేపడుతున్నామని, అందుబాటులో హాజరు కాని ఓటర్లు 68416, డుప్లికేట్ 4360, షిఫ్టెడ్ 33101, చనిపోయినవారు 28182 గా గుర్తించడం జరిగిందనీ వాటిపై తదుపరి చర్యలు చేపట్టామని అన్నారు. ఎపిక్ కార్డుల ప్రింటింగ్ మరియు డెలివరీ మార్గదర్శకాలకు అనుగుణంగా చేపడుతున్నామని, అలాగే ప్రతి 15 రోజులకు ఒకసారి ఎపిక్ కార్డుల ప్రింటింగ్ మరియు వాటి పంపిణీ చేపడుతామని తెలిపారు. విసి అనంతరం కలెక్టర్ ఈ ఆర్ ఓ లకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల్ కిషోర్, ఈ ఆర్ఓలు కనక నరసా రెడ్డి, కోదండ రామిరెడ్డి, కిరణ్ కుమార్, చంద్ర ముని, శ్రీనివాసులు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సురేష్, సిబ్బంది పవన్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# గగనయాన్ తరహాలో 'సముద్రయాన్'

- వచ్చే ఏడాది ప్రయోగానికి చురుగ్గా ఏర్పాట్లు
- 6 వేల మీటర్ల లోతున సముద్ర గర్భ అన్వేషణ
- తిరుపతి టెక్నాలజీ సదస్సులో కేంద్ర ఎర్త్ సైన్సెస్ సెక్రెటరీ డాక్టర్ రవిచంద్రన్



తిరుపతి, సెప్టెంబర్ 12, మనం న్యూస్: గగన్ యాన్ తరహాలో సముద్రయాన్ కు భారత శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారనీ, వచ్చే ఏడాది ఈ ప్రాజెక్టును ప్రారంభించే అవకాశం ఉందని కేంద్ర భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి, ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ రవిచంద్రన్ పేర్కొన్నారు. డీప్ ఓషన్ టెక్నాలజీ మిషన్లో భాగంగా సముద్ర వనరులు, సముద్ర గర్భంలోని జీవ వైవిధ్యంపై అధ్యయనం చేసేందుకు ఈ ప్రాజెక్టును చేపడుతున్నట్లు ఆయన వివరించారు. తిరుపతి ఇన్నోవేషన్ సైన్స్ అండ్ టెక్నాలజీ, విజ్ఞానభారతి సంయుక్తంగా తిరుపతి ఐఐటీలో మంగళవారం నేషనల్ సైన్స్ అండ్ టెక్నాలజీ మిషన్స్ పై నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో డాక్టర్ రవిచంద్రన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముగ్గురు ఆక్వానాట్స్‌తో ప్రయాణం చేయడానికి అనువైన జలాంతర్గామిని ఈ పరిశోధనకు సిద్ధం చేస్తున్నట్లు డాక్టర్ రవిచంద్రన్ పేర్కొన్నారు. అంతేకాకుండా సముద్ర జల చరాలను గుర్తించడమే కాకుండా వాటి పరిరక్షణకు డీప్ సీ డైవర్సిటీ పరిశోధన జరుగుతుందన్నారు. ఆయిల్ అండ్ గ్యాస్, మెటల్స్ వంటి సముద్ర ఆర్థిక వనరులను సమగ్రంగా గుర్తించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. భారత ఆర్థిక వృద్ధి రేటులో 4 శాతం బ్లూ ఎకానమీ ద్వారా సమకూరుతున్నట్లు రవిచంద్రన్ వివరించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన నీతి ఆయోగ్ మెంబర్, ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ కే సారస్వత్ మాట్లాడుతూ, సమాజ స్థితి గతులను సైన్స్ మారుస్తుందన్నారు. స్థిరమైన సమాజం కోసం శాస్త్ర సాంకేతిక రంగాని సమగ్రంగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. టెక్నాలజీ ద్వారా సంపదను సృష్టించుకోవాలని సూచించారు. డీఆర్డీవో డైరెక్టర్ జనరల్ డాక్టర్ బికే దాస్ డీఆర్డీవో సాధించిన ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భారత రాడార్లు, ఆయుధాల సామర్థ్యాన్ని వివరిస్తూ టెక్నాలజీ వృద్ధి కోసం డీఆర్డీవో చేస్తున్న కృషిని వివరించారు.శాంతాబయోటెక్ వ్యవస్థాపకులు డాక్టర్ వరప్రసాదరెడ్డి మాట్లాడుతూ, జ్ఞానం లేని విద్య, మానవత్వం లేని మనిషి వ్యర్థమన్నారు. హెపటైటిస్ బి వ్యాక్సిన్ ను తయారు చేసిన నేపథ్యాన్ని వివరిస్తూ, కష్టాన్ని నమ్ముకున్న ప్రతి ఒక్కరూ సత్ఫలితాలను సాధిస్తారన్నారు. తిరుపతి ఐఐటీ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ తన స్వాగతోపన్యాసంలో ఐఐటీ గురించి వివరించారు.పరిశోధనలను పెంచేందుకు జరుగుతున్న కషిని వివరించారు. తిరుపతి ఐఎస్ టీ ఎఫ్ ప్రెసిడెంట్ డాక్టర్ డి నారాయణరావు మాట్లాడుతూ, సైన్స్ అండ్ టెక్నాలజీ పై విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లకు సమగ్రమైన అవగాహన కల్పించడమే కాకుండా తగిన ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఐఎస్ఎఫ్ను ప్రారంభించామన్నారు. ఈ వేదిక ద్వారా పరిశోధనల అవకాశాలను మెరుగుపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఐటి డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ, విజ్ఞానభారతి ప్రతినిధి త్రిస్టా ఠాకూర్, ఐఎస్టిఎఫ్ కార్యదర్శి టి నారాయణరావు పాల్గొన్నారు.

## నేడు జగనన్నకు చెబుదాం



సోమల, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : పుంగనూరు నియోజకవర్గం సోమలలో బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో నాగరాజ మంగళవారం తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శన్మోహన్‌తో పాటు అధికారులందరూ పాల్గొంటారని పేర్కొన్నారు. మండల పరిధిలో ప్రజలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే కార్యక్రమాన్ని హాజరయ్యే అధికారులందరూ ఉదయం తొమ్మిది గంటలకు ఎంపీడీవో కార్యాలయ నూతన సమావేశ మందిరానికి చేరుకోవాలని కోరారు.

## నేడు పోలీస్ స్టేషన్లో ఒక మోటార్ సైకిల్, 4కార్లు వేలం



బంగారుపాలెం, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో 13వ తేదీన ఉదయం 9 గంటలకు ఒక మోటార్ సైకిల్.4. కార్లు వేల వేసినట్లు సీఐ నాగరాజు రావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన వేళలో పాల్గొన్నవారు. 13వ తేదీ 9 గంటలకు డిపాజిట్ కట్టి పాల్గొనవలసిందిగా తెలిపారు.

## మల్లప్ప దేవాలయ కుంభాభిషేకానికి రెస్కో ఛైర్మన్ సెంథిల్ కుమార్ రూ.7లక్షలు విరాళం



కుప్పం, సెప్టెంబర్ 12, మనం న్యూస్: గుడుపల్లి మండలం సంబంధించి సంగనపల్లి వద్ద ఉన్న మల్లప్ప కొండపై వెలసియున్న శ్రీ ప్రసన్న శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానం కుంభభిషేకం మహోత్సవం కు రెస్కో చైర్మెన్ సెంథిల్ కుమార్ ఏడు లక్షల విరాళం అందించారు. ఎంతో ప్రతిష్ట చెందిన మల్లప్ప దేవాలయం పున: నిర్మాణం పూర్తికాగా ఆలయ కుంభభిషేకం కోసం సెంథిల్ ఏడు లక్షలు విరాళంను మండల వైకాపా ప్రజాప్రతినిధులు బృందంకు అందించారు. నేడు ఈ మహోత్సవం కు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి హాజరు కానున్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ కృష్ణమూర్తి, ఎంపిపి వరలక్ష్మి, వైస్ ఎంపిపి శ్రీనివాసులు,సర్పంచ్ లు అమర్ నాద్, గోవిందారాజులు, దేవరాజులు, ఉపసర్పంచ్ సుబ్బు, సంపంగి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గోపినాథ్

చిత్తూరు,సెప్టెంబర్ 12, మనం న్యూస్: వెనుకబడిన తరగతుల వారు సామాజికంగా ,ఆర్థికంగా ఎదగడానికి కృషిచేసిన వ్యక్తి గోపీనాథ్ అని రాష్ట్ర ప్రభుత్వ ప్రవాశభారతీయుల వ్యవహారాల సలహాదారులు ఎం .జ్ఞానేంద్ర రెడ్డి అన్నారు.చిత్తూరు మాజీ ఎమ్మెల్యే అర్.గోపీనాథ్ 7వ వర్ధంతినీ ఆయన తనయుడు వైయస్అర్ పార్టీ నాయకుడు భూపేష్ గోపీనాథ్ అధ్వర్యంలో మంగళవారం నాడు సంతపేట కూడలి నందు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జ్ఞానేంద్ర రెడ్డి హాజరైనారు. అనంతరం గోపీనాథ్ చిత్రపటానికి పూలు వేసినివాళులు అర్పించారు. అనంతరం భూపేష్‌తో, కలసి పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, కార్పొరేటర్ జగదీష్,మాజీ కౌన్సిలర్ చిట్టి, శ్రీనివాసులు, శివ, విజయ్, గోపీనాథ్ అభిమానులు, భూపేస్ యూత్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టుకు టిడిపి నాయకుల నిరసన

- మా నాయకుని వదిలేదాకా నిరసన ఆపం
- టిడిపి నాయకులు హెచ్చరిక



బంగారుపాలెం, సెప్టెంబర్ 12, మనం న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని జైల్లో పెట్టడం మంచిది కాదనిరాష్ట టిడిపి ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం మేరకు చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలంలోని బెంగళూరు చెన్నై జాతీయ రహదారి పక్కన టిడిపి కార్యాలయం ముందు బంగారు పాల్యం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యులు కోకో ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో వైస్. సర్పంచి లోకనాథ నాయుడు. మండల ఉపాధ్యక్షులు జయచంద్ర నాయుడు. వైస్ సర్పంచి లోకనాథ నాయుడు. మాజీ సింగల్ వింటూ అధ్యక్షులు హేమచంద్ర నాయుడు బాస్ మొల వంశీ జెసిపి శివ. రైతు నాయకుడు రాజేందర్ నాయుడు. కమలాద రెడ్డి..పలువురు కార్యకర్తలు ఆధ్వర్యంలో రోడ్డు పక్కన తెలుగుదేశం కార్యాలయం ముందు కూర్చుని మా నాయకుని వదిలే దాకా మేము నిరసన కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అనవసరముగా కేసులు పెట్టిమంచిది కాదని తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరించారు. మా నాయకుడిని రోడ్డున భారీ టిడిపి నాయకులు నిరసన తెలిపారు. మా నాయకుని వదలకపోతే భారీ ఎత్తున రోడ్డుపైన ధర్నా చేస్తావని ప్రభుత్వానికి హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు 72 సంవత్సరం అయినా మాజీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేయడం మంచిది కాదని అన్నారు. అనంతరం ఉదయం నుండి సాయంత్రం 10. గంటల నుండి1. ఒంటిగంట వరకు బెంగళూరు చెన్నై జాతీయ రహదారి రోడ్డు పక్కన కూర్చొని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు మహిళా అధ్యక్షురాలు వల్లేరి కృష్ణకుమారి. మండల అధ్యక్షులు దేవా. రాధిక. సింగల్ విండో మాజీ అధ్యక్షులుహేమచంద్ర నాయుడు. రాజేందర్ నాయుడు రైతు నాయకుడు. జెసిపి శివ. మొగిలి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మంజునాథు. చంద్రశేఖర్. (కవి). అణువు. మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు. బాబు. రాజా. రవి. మండల ఎస్ఎస్సి అధ్యక్షులు రవి. ఎంపీటీసీ రవీంద్ర. తెలుగు యువత రమేష్. గిరిబాబు. ఎంపిటీసీ నలగాంపల్లి. గిరి. సర్పంచి చిన్నయ్య. మాజీ సర్పంచి కమల్ నాథ్ రెడ్డి. శ్రీధర్. వనిజ. బాస్మల వంశి. అశోక్. చరణ్. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అభిమానులు పలువురు పాల్గొన్నారు.

## మనబడి, నాడు-నేడు ఫేజ్2 పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలి

- ఎంఇఓ బాబ్జి



పాకాల, సెప్టెంబర్ 12, మనం న్యూస్: మన బడి నాడు నేడు ఫేస్ 2 పనులను ఈ నెల చివరి కంటా పూర్తి చేయాలని తిరుపతి జిల్లా పాకాల మండలం విద్యాశాఖాధికారి బాబ్జి అన్నారు. మంగళ వారం పాకాల యమ్.పి.డి.ఓ. ఆఫీస్ నందు యమ్ .పి.డి.ఓ.ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో నాడు నేడు పాఠశాలల ప్రధానో పాధ్యాయులు మరియు గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నాడు నేడు పనులను పూర్తి చేయాలని తెలిపారు. పనులు పూర్తి చేయడానికి ఏమైనా డబ్బులు కావాలంటే ప్రభుత్వం ఇచ్చే ఏర్పాటు చేస్తామని తెలిపారు. మొదట మరుగుదొడ్లు పూర్తి చేయాలన్నారు. తదుపరి త్రాగునీరు సౌకర్యం, మరమ్మతులు, విద్యుత్ సౌకర్యం పూర్తి చేయాలన్నారు. పాఠశాలకు కావలసిన డోర్స్,ఫ్యాన్స్, గ్రీన్ చాక్ బోర్డ్స్, స్మార్ట్ టి.వి. మొదలైనవి ప్రభుత్వం పంపిస్తుందని అన్నారు. యమ్. పి.డి.ఓ.మాట్లాడుతూ నాడు నేడు వల్ల పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగు పడ్డాయని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు బిల్లులు అప్లోడ్ చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు మహమ్మద్ రఫీ,కుమార్ రెడ్డి ,సి.ఆర్.పి.లు శ్రీనివాసులు ,జ్యోతి,ముని కృష్ణ పాల్గొన్నారు.

# ఎత్తయిన నడకమార్గాల కోసం దీర్ఘకాలిక ప్రణాళిక

- క్రూరమృగాలు దగ్గరకు రాకుండా చర్యలు
- నడకమార్గాలను సురక్షిత జోన్లుగా మార్చే యత్నం
- యాత్రికుల భద్రత, వన్యప్రాణుల సంరక్షణ రెండూ ముఖ్యమే



తిరుమల,సెప్టెంబర్ 12, మనం న్యూస్: యాత్రికుల భద్రతతోపాటు వన్యప్రాణుల సంరక్షణ రెండూ ముఖ్యమేనని, తిరుమల నడకమార్గాల్లో ఎత్తయిన నడకమార్గాలు ఏర్పాటుకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిసున్నామని ఆంధ్రప్రదేశ్ వైల్ లైఫ్ చీఫ్ వార్డెన్ శ్రీ మధుసూధన్ రెడ్డి వెల్లడిరచారు. క్రూరమృగాలు దగ్గరకు రాకుండా ఈ మార్గాలను సురక్షిత జోన్లుగా మార్చడమే రాష్ట్ర ప్రభుత్వం, టీటీడీ లక్ష్యమని తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం శ్రీ మధుసూధన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్రికులకు జంతువులు తారసపడకుండా చేపట్టాల్సిన స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలపై టీటీడీ ఈవో శ్రీ ఎవి ధర్మారెడ్డితో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. చిరుత దాడిలో ఆరేళ్ల చిన్నారి మృతి చెందిన ఘటన తరువాత తిరుమల కాలిబాట మార్గాలు, ఘాట్ రోడ్లలో భద్రతా చర్యలను ముమ్మరం చేసినట్టు తెలిపారు. ఏడో మైలు నుండి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు 20 రియల్ టైమ్ హై-ఫై కెమెరాలు, మరో 300 కెమెరా ట్రాప్లను ఏర్పాటు చేశామన్నారు. మరో 500 అధునాతన సిమ్ బేస్డ్ రియల్ టైమ్ కెమెరా ట్రాప్ లను కొనుగోలు చేసి ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటివరకు 5 చిరుతలను బందించి ఎస్వీ జూ పార్కుకు తరలించామని తెలిపారు. అలిపిరి నడకమార్గంలోని దుకాణాల్లో ఆహార వ్యర్థాలను పడేస్తుండడం వల్ల, వీటి కోసం జింకలు, అడవి పందులు, కుక్కలు వంటి జంతువులు వస్తున్నాయని చెప్పారు. ఈ జంతువుల కోసం చిరుతలు, ఎలుగుబంట్లు ఇటువైపు వస్తున్నాయని, ఈ కారణంగా ఆహారపదార్థాలు విక్రయించే దుకాణాలపై ఆంక్షలు విధించామని తెలిపారు. నడకమార్గాల్లో సాధారణ స్థితి నెలకొనే వరకు సెక్యూరిటీ గార్డు తోడుగా 100 మంది భక్తులను గుంపులుగా పంపడం, 12 ఏళ్లలోపు పిల్లలను మధ్యాహ్నం 2 గంటల వరకు మాత్రమే అనుమతించడం, ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాలు అనుమతించడం వంటి చర్యలు కొనసాగుతాయని ఆయన చెప్పారు. దీర్ఘకాలిక చర్యగా ఎత్తయిన నడకమార్గాలనే సూచించారు. శేషాచల కొండలు అరుదైన వృక్షజాలం, జంతుజాలంతో గొప్ప ప్రకృతి సౌందర్యాల నిధిగా ఉన్నాయన్నారు. నూతన నడక మార్గాల్లో యాత్రికులు ప్రకృతి అందాలను వీక్షించి గొప్ప అనుభూతిని పొందుతారని, వన్యప్రాణులు హాయిగా సంచరిస్తాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అటవీ సంరక్షణాధికారి నాగేశ్వరరావు,టీటీడీ డెప్యూటీ సీఎఫ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కీరమంద గ్రామంలో వైద్య శిబిరం



బంగారుపాలెం, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : కీరమంద గ్రామపంచాయతీ పరిధిలో తుమ్మ కుప్పం డాక్టర్ లోకేతు ఆధ్వర్యంలో మంగళవారం కీర మంద గ్రామపంచాయతీ పరిధిలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైయస్సార్ కంటి వెలుగు భాగముగా అవ్వతాతలకు వైద్య శిబిరాన్ని నిర్వహించి.కంటి అద్దాలు పంపిణీ చేశారు. డాక్టర్ లోకేత్. కార్యదర్శి సింగల్ రాయలు. వారి ఆధ్వర్యంలో 30 మంది రాగా పరీక్షలు ఉచితంగా మందులు సూదులు పంపిణీ చేశారు. ఎం.ఎల్.హెచ్.పి సుమీ.ఏఎన్ఎం భారతి. ఆశ. గ్రామంలో రోగులకు చక్కెర బీపీ వారి పట్ల అవగాహన సదస్సు చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురురోగులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులో బయటపడాలి

- మారియమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి



కుప్పం, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : కుప్పం మండలములో చెక్కునత్తం గ్రామంలో గ్రామ దేవత మారియమ్మ దేవస్థానంలో పూజా కార్యక్రమం చేసి అమ్మవారి ఆశీస్సులతో చంద్ర బాబు నాయుడు గారు ఆరోగ్యంగా అక్రమ కేసుల్లో నుండి బయటికి వచ్చి రాష్ట్ర ప్రజల తరుపున పోరాటం చేయటానికి భగవంతుని, ప్రజల ఆశీస్సులు కలగాలని కోరుతూ పూజా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కు నత్తం మణి, పార్టీ అధ్యక్షుడు మునిరత్నం, తిమ్మప్ప, బీరప్ప, నాగరాజు, రాము, తదితరుల పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారికి ఆర్థిక సహాయం చేసిన లారెన్స్ ఫ్యాన్స్



కుప్పం, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : కుప్పం మండలం కత్తిమానుపల్లికి చెందిన సీత గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఉండడంతో ఎవరైనా సహాయం చేయాలని తెలపడంతో విషయం తెలుసుకున్న వడ్డిపల్లి రాఘవ లారెన్స్ ఫ్యాన్స్ నిరుపేద మహిళలకు ఒక నెలకు సరిపడు నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగరాజు, కృష్ణ, కోదండ, గణ, పరమ, ప్రేమ్, జీవ, సంజయ్, రామ్, పనువెల్, శ్యామ్, జీవా, లక్ష్మణ్, భువనేశ్వర్, రాజా, శేఖర్, మనో, చిన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ నల్ల గంగమ్మ తల్లికి వెండి కవచనానికి విరాళం

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 12, మనం న్యూస్: శ్రీకాళహస్తి బహుదూర్ పేట తెట్టు వద్ద వెలిసియున్న శ్రీ శ్రీ నల్ల గంగమ్మ తల్లికి వెండి కవచానికి 25,116 రూపాయలు బహుదూర్ పేట వాస్తవ్యులు సామాను చంద్రశేఖర్ రెడ్డి విరాళం ఆలయ చైర్మన్ కంఠా రమేష్ కు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు విరాళం అందజేసిన దాతలకు తీర్థ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అనిల్, యాదగిరి, మాధవ తదితరులు పాల్గొన్నారు.

## భారీ ఎత్తున వినాయక ప్రతిమల వితరణ

- 1000 వినాయక ప్రతిమల వితరణ పంపిణీ కి సిద్ధం చేస్తున్న నిర్వాహకులు
- సురేంద్ర కుమార్ రెడ్డి
- 8, 9, 10 అడుగుల ఎత్తునే విగ్రహాలు సిద్ధం చేశారు
- ఉచిత విగ్రహాల కోసం ముందుగా రిజిస్టర్ చేసుకున్న ఉత్సవ కమిటీలకు అందిస్తున్నారు
- 1996 నుంచి వినాయక ప్రతిమల వితరణకు శ్రీకారం
- వినాయక చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సురేంద్ర కుమార్ రెడ్డి



తిరుపతి, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : వినాయక చవితి సందర్భంగా వినాయక ప్రతిమల ఉచిత వితరణకు భారీ ఎత్తున శ్రీకారం చుట్టినట్టు వినాయక చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సురేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా రానున్న వినాయక చవితికి ఎనిమిది నుంచి పది అడుగుల ఎత్తు ఉన్న సుమారు 1000 విగ్రహాలను తిరుపతి, చిత్తూరు జిల్లాలోని పలు ప్రాంతాల వినాయక చవితి ఉత్సవాల కమిటీల గురించి నిర్వహకుల విన్నపం మేరకు వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు సురేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. చిత్తూరు జిల్లా బి ఎన్ కండ్రిగ మండలం వెస్ట్ వరత్తూర్ గ్రామంలో జన్మించిన సురేంద్ర కుమార్ రెడ్డి 1995 మద్రాసు పట్టణంలో డిగ్రీ చదివే రోజుల్లో చూసినా అనేక దృశ్యాలు, సంఘటనల దృష్ట్యా వినాయక భక్త బృందం వారు పడే బాధలను దృష్టిలో పెట్టుకుని,1996వ సంవత్సరం నుంచి వినాయక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తన సొంత నిధులతో వినాయక ప్రతిమలను భక్తులకు అందించడం జరుగుతోందన్నారు. ఆనాటి నుంచి అనేక ప్రాంతాల్లో జరిగే ఉత్సవాలకు వినాయక ప్రతిమలను వినాయక కమిటీ నిర్వాహకులకు అందిస్తూ ప్రోత్సహిస్తున్నామని సురేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. రంగులు రసాయనాలతో తయారుచేసిన విగ్రహాలు నీటిలో నిమజ్జనం చేసిన ప్పుడు పర్యావరణం కలుషితం అవుతుందిని గ్రహించి పర్యావరణ పరిరక్షణకు ముప్పు వాటిల్లకుండా వాతావరణం కలుషితం కాకుండా ఉండుటకు కాగితపు గుజ్జు సహజ సిద్ధమైన రంగులతో వినాయక ప్రతిమలను తయారుచేశారు. గతంలో పలువురు ప్రముఖులు పర్యావరణ పరిరక్షణ కాపాడుతూ కాలుష్య రహిత ప్రతిమలను పంపిణీ చేసినందుకు సురేందర్ రెడ్డి గారిని ప్రశంసించారు. కాలుష్య రహిత ప్రతిమలను చేయుటకు ప్రత్యేకంగా తమిళనాడు నుంచి విగ్రహ తయారీ నిపుణుడు వినాయగన్ రప్పించారు. దీనికోసం సుమారు 50 మంది కార్మికులు బృందం వీటిని తయారు చేస్తుంటారు. ఒక వినాయక ప్రతిమను సిద్ధం చేయుటకు 8 రోజులు సమయం పడుతుంది. తిరుపతి సమీపంలోని మంగళం ప్రాంతంలో తయారు చేసిన వినాయక ప్రతిమలను చిత్తూరు, తిరుపతి, జిల్లాల పరిధిలోని తిరుపతి, రేణిగుంట, శ్రీ కాళహస్తి, వెంకటగిరి, పుత్తూరు తదితర ప్రాంతాల్లో యువకులను ప్రోత్సహిస్తూ ఆయా ప్రాంతాల్లో జరిగే ఉత్సవాలకు వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని వినాయక చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సురేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. వినాయక చవితి ముందు వారం నుంచి విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందని, ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు, యువకులు శాంతిభద్రతకు ఆటంకం కలిగించకుండా ఉత్సవాలను సంతోషంగా జరుపు కొని, ఆగణనాథుని కృప పొందాలని సురేంద్ర కుమార్ రెడ్డి కోరారు.

## నాపై తప్పుడు ఆరోపణలు చేయడం సబబు కాదు

- యన్.ఆర్.ఐ పుష్పా రాణి



చిన్నగొట్టిగల్లు, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : నాపై తప్పుడు ఆరోపణలు చేయడం సబబు కాదని యన్ ఆర్ ఐ పుష్పా రాణి అన్నారు. మంగళవారం ఎన్ఆర్ఐ పుష్పారాణి చిన్నగొట్టిగల్లు మండలంలోని స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని లంకిపల్లి వారిపల్లి కి చెందిన కొంతమంది స్థానికులు నాపై రాజకీయపరమైన ఒత్తిళ్లు చేసి నా యొక్క వ్యక్తిగత జీవితం పై దాడి చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. ప్రభుత్వ భూములు కబ్జా చేసుకునే పరిస్థితి తమకు లేదని తమకున్న భూములు పిత్రార్జితమన్నారు. ఆ భూమిలో 20 సంవత్సరాలుగా మామిడి పండ్ల తోటలు ఉన్నాయని అన్నారు. తమకు చెందిన భూములు రికార్డు పరంగా పక్కాగా ఉన్నాయని, ఒకవేళ కుటుంబ పరంగా అన్నదమ్ముల మధ్య ఏదైనా తగాదా భూములు ఉన్నట్లయితే కోర్టు పరంగా తమకు కావాల్సిన హక్కు,అర్హతలు ఉన్నాయని, వాటిపై ఇతరులు ఆరోపణలు చేయడం మంచిది కాదన్నారు. చుట్టుపక్కల వారికి అనుకూలంగా తనకున్న ఒరిజినల్ పట్టా భూమి లో దారి సౌకర్యం కల్పించానని, అయినా కూడా నాపై ఆరోపణలు చేయడం రాజకీయ కుట్రలో భాగమేనన్నారు.తాము బ్రతుకుదేరువు కోసం ఉద్యోగరీత్యా అమెరికా లో ఉన్నను .అప్పుడప్పుడు సొంత ఉరికి వచ్చి ఇల్లు పొలాలను చూసుకొనే వాళ్ళమన్నారు.తమకు వచ్చిన వాటా భూమి అన్యాక్రాంతం ఐపోతుండగా భూమిని సంరక్షించుకోవడం కోసం అభివృద్ధి పనులు చేయదలిస్తే ఆ పనులును చేసుకోవడానికి అడ్డుపడుతుండడం ముమ్మాటికి కక్ష సాధింపు చర్యే నన్నారు. న్యాయ సహాయం కోసం పోలీసులను ఆశ్రయిస్తానన్నారు. కొంతమంది స్థానిక రాజకీయ నాయకులు నాపై పని గట్టుకొని నాపై, నా కుటుంబం పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇది వారికి తగదని ఆమె తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ కుటుంబాన్ని వేధించడం మానుకోవాలని ఆమె హితువు పలికారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం అయితే న్యాయ సహాయం కోసం కోర్టును ఆశ్రయించి, పరువు నష్టం ధావా వేయాల్సి వస్తుందని పుష్పారాణి ఘాటుగా హెచ్చరించారు.

## విద్యార్థులను ఉద్యోగులుగా తీర్చిదిద్దే ఏకైక విద్యా సంస్థ ఎస్డిహెచ్ఆర్

- అందరి సహకారంతోనే తిరుపతి అభివృద్ధి..
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి



తిరుపతి, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : ఎస్ డి హెచ్ ఆర్ విద్యాసంస్థలలో చదువు తున్న విద్యార్థులను ఉద్యోగాలుగా అవకాశాలు కల్పించిన ఏకైక విద్యాసంస్థ శ్రీదేవి పట్ల హరినాథ్ రెడ్డి డిగ్రీ మరియు పీజీ అని తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి తెలిపారు. మంగళవారం మహతి ఆడిటోరియంలో ఎస్ డి హెచ్ ఆర్ విద్యాసంస్థల ఫ్రెషర్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మొదట కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అభినయ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలకు పైగా తిరుపతిలో ప్రారంభించబడిన ఎస్ డి హెచ్ ఆర్ విద్యాసంస్థలలో చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు ఆర్థికంగా ఎదిగేటట్లు చేయటం ఎంతో అభినందనీయమన్నారు. తన తండ్రి భూమన కరుణాకర్ రెడ్డి నేతృత్వంలో తిరుపతి రోజురోజుకు ఎంతో అభివృద్ధి చెందు తోందని, ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఎస్డిహెచ్ ఆర్ విద్యా సంస్థల చైర్మన్ డివిఎస్ చక్రవర్తి రెడ్డి మాట్లాడుతూ తమ విద్యా సంస్థలలో క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతోపాటు పలు ఎమ్ఎన్ఓ కంపెనీలతో ఒప్పందం చేసుకుని వేలాదిమంది విద్యార్థులను ఉద్యోగులుగా తీర్చిదిద్దిన ఘనత తమదేనన్నారు. విద్యార్థులకు ప్రతి ఏటా నూతన టెక్నాలజీతో, సొంత భవనాలలో విద్యను అందిస్తూ అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నామన్నారు. అనంతరం సినీ మిమిక్రీ ఆర్టిస్టు శివారెడ్డి మిమిక్రీ విద్యార్థులను ఎంతో అలరించింది. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉషా, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ పెన్షన్లు మంజూరు

- మున్సిపల్ చైర్మన్ అలీం భాష



సోమల, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : వైకాపా ప్రభుత్వంలో అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేసి పంపిణీ చేయడం జరుగుతోందని పుంగనూరు మున్సిపల్ చైర్మన్ అలీం భాష పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో, నూతన పెన్షన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర జానపద కళల అకాడమీ చైర్మన్ కొండవీటి నాగభూషణం, డిసిసి బ్యాంక్ చైర్మన్ బైరెడ్డిపల్లి కృష్ణమూర్తి హాజరయ్యారు.330 నూతన పెన్షన్లను అవ్వ తాతలకు పంపిణీ చేయడం జరిగినవి. ఈ కార్యక్రమంలో, వైస్ చైర్మన్ కొండవీటి నాగేంద్ర జిల్లా వక్స్ బోర్డ్ చైర్మన్ ఎండి రహంతుల్లా సచివాలయ కన్వీనర్,వరదా రెడ్డి గౌరవ కౌన్సిలర్ సభ్యులుకో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాసరం దళితవాడకు మినరల్ వాటర్ సప్లై

- కలవగుంట భరత్ రెడ్డి



తొట్టంబేడు, సెప్టెంబర్ 12, మనం న్యూస్: మండలంలోని కాసరం పాత దళితవాడలో పది రోజులుగా నెలకొన్న దాహార్తిని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి తీర్చారు. కాసరం పాత దళితవాడలో తాగునీటి బోరు పది రోజుల కిందట మరమ్మతులకు గురైంది. దళితవాడ వాసులు ఈ విషయాన్ని అపుడే సచివాలయ ఉద్యోగులకు తెలియచేశారు. దళితవాడలో తాగునీటి సమస్య తీర్చాలని వారు విన్నవించారు. అయినా వారు పట్టించు కోలేదు.దీంతో గ్రామస్థులు ఈ సమస్యను జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి దృష్టికి తెచ్చారు. దళితవాడ వాసుల సమస్యను విన్న కలవగుంట భరత్ రెడ్డి వెంటనే స్పందించారు. దళితవాడలోని 80 ఇళ్లకు పైగా మినరల్ వాటర్ ను పంపించి వారి సమస్యను తీర్చారు. తమ సమస్యను చెప్పిన వెంటనే స్పందించిన కలవగుంట భరత్ రెడ్డి కి గ్రామస్థులు ధన్యవాదాలు తెలియచేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 12, మనం న్యూస్: రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ములకలచెరువు మండలంవేపూరికోట పంచాయతీ వెంగన్నగారిపల్లెకు చెందిన హరి భార్య వరలక్ష్మి (30) మంగళవారం ఉదయం ద్విచక్రవాహనంలో పొలం వద్దకు వెళ్తుండగా మార్గమధ్యంలో కుక్క అడ్డు రావడంతో అదుపుతప్పి పడింది. ఈ ప్రమాదంలో కాళ్లు చేతులు విరిగి తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు ఆమెను 108 వాహనంలో మదనపల్లెప్రభుత్వాసుపత్రికి తరలించారు. నిమ్మనపల్లె మండలం బండ్లపై గ్రామానికి చెందిన రైతు అంజప్ప మంగళవారం ఉదయం మదనపల్లెకుద్విచక్రవాహనంపై వెళ్తుండగా మార్గమధ్యంలోని పిట్టావాండ్లపల్లె వద్ద ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన్ను 108వాహనంలో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రి అవుట్ పోస్టు సిబ్బంది సమాచారాన్ని నిమ్మనపల్లె పోలీసులకు తెలియజేయడంతో కేసు విచారణ చేస్తున్నారు.

## జిఈఆర్ సర్వేను పూర్తి చేయండి

- నాడు - నేడు పనులు పనులు వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్

చిత్తూరు, సెప్టెంబర్ 12, మనం న్యూస్: బడి ఈడు పిల్లలు పాఠశాలలో ఉండాలని ప్రభుత్వం భావించి జిఈఅర్ సర్వే నిర్వహిస్తోందని, సచివాలయ ఉద్యోగులు తప్పని సరిగా పాఠశాలలను సందర్శించాలని, నాడు - నేడు పనుల ను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ తెలిపారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఎంఈఓలు, ఇతర ఇంజనీరింగ్ అధికారులతో జిఈఆర్ సర్వే పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పైబడి 18 సంవత్సరాలలోపు ఉన్న వారు తప్పనిసరిగా పాఠశాలల్లో ఉండాలని, చిత్తూరు జిల్లా తమిళనాడు, కర్ణతక రాష్ట్రాలకు సరిహద్దు జిల్లా కావడంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లిన 18 సం.లలోపు గల పిల్లలను గుర్తించి వారి వివరాలు తప్పనిసరిగా మైగ్రేటెడ్ కింద నమోదు చేయాలని అన్నారు. ఈ సర్వే ప్రక్రియను మరో రెండు రోజులలో పూర్తి చేయాలన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, డిజిటల్ అసిస్టెంట్లు తప్పనిసరిగా వారి సచివాలయ్ పరిధిలోని పాఠశాలల్లో సందర్శించాలన్నారు. నాడు-నేడు పనులకు సంబంధించి పనులను సకాలంలో పూర్తి చేయాలని, సిమెంట్ అవసరమైన పక్షంలో ఇతర ప్రాంతాల నుంచి సర్దుబాటు చేస్తామనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావ్తో పాటు సమగ్ర శిక్ష ఏ పి సి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు

• జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

కర్నూలు, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : జిల్లాలోని స్కానింగ్ సెంటర్లు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన కమిటీ సభ్యులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రా ప్రియేట్ అథారిటీ కమిటీ (పిసి, పిఎన్‌డిటి ఆక్ట్ ) సమావేశం ను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ సెంటర్‌లలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసే హాస్పిటల్, స్కానింగ్ సెంటర్ల పై ఆకస్మిక తనిఖీలు, డెకాయ్ ఆపరేషన్ చేపట్టాలని కమిటీ సభ్యులకు సూచించారు. స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న యాజమాన్యాల వారిని సమావేశపరిచి వారికి అవగాహన కల్పించి అనంతరం తదుపరి ఆమోదం తెలియజేయాలని కలెక్టర్ కమిటీ మెంబర్లకు సూచించారు. సమాజంలో స్త్రీ, పురుషులు ఇద్దరు సమానమే అని లింగ వివక్ష ఉండకూడదని పేర్కొన్నారు. గర్భంలో ఉన్న పిండం, తల్లి ఆరోగ్య పరిస్థితిపై పరీక్ష కోసం స్కానింగ్ పరికరాలు వాడాల్సి ఉంటుందని, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టాన్ని కఠినంగా అమలు చేయడం ద్వారా భ్రూణ హత్యలను నివారించవచ్చు అని అన్నారు. భ్రూణ హత్యలతో భవిష్యత్తులో ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుందని తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడుతున్న స్కానింగ్ సెంటర్ల వారి రిజిస్ట్రేషన్ తొలగించడం,క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు.ప్రజలలో గర్భస్థ పిండలింగ నిర్ధారణ చట్టంపై అవగాహన పెంచేలా కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి బి.భూపాల్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ టి.సర్కార్,డిఎం, హెచ్ఒ. రామ గిడ్డయ్య, డాక్టర్ బాల మద్దయ్య,తదితరులు పాల్గొన్నారు.






## ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ 2024 తయారీపై కలెక్టర్లతో సమీక్ష

కర్నూలు, సెప్టెంబరు, 12, మనం న్యూస్ : ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ 2024 తయారీపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు.మంగళవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా ఓటర్ల జాబితా పునః పరిశీలన, 6,7,8 ఫామ్‌ల స్వీకరణ, ఇంటింటి సర్వే, డూప్లికేట్, షిఫ్టెడ్, డెత్ ఎలెక్టోరల్స్, జంక్ క్యారెక్టర్, 10 కంటే ఎక్కువ ఓట్లు ఉన్న హౌసెస్, రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్స్, మొదటి, రెండవ, మూడవ దశ లో ఎపిక్ కార్డ్స్ జనరేషన్, ప్రిటింగ్, పంపిణీ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి మాట్లాడుతూ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశాల్లో లేవనెత్తిన అంశాలపై కూలంకషంగా పరిశీలించి వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ నెల 16వ తేదిన నిర్వహిస్తున్న ఎఫెల్సి (ఎఫ్ ఎల్ సి) వర్క్ షాప్‌కు జిల్లా కలెక్టర్లతో పాటు ఒక సీనియర్ సూపర్వైజరీ అధికారి హాజరు కావాల్సి ఉంటుందని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కర్నూలు జిల్లాలో తీసుకున్న చర్యలను వివరిస్తూ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో తొలగించబడిన ఓటర్ల కు సంబంధించి పూర్తి స్థాయిలో పున: పరిశీలించడం జరిగిందన్నారు.. రాజకీయ పార్టీ ప్రతినిధుల నుండి వచ్చిన 57,370 ఫిర్యాదులను కూడా పరిష్కరించడం జరిగిందన్నారు. ఫార్మ్-6కు సంబంధించి 65,846, ఫార్మ్-7కు సంబంధించి 46,912, ఫార్మ్-8 కు సంబంధించి 54,561 వచ్చాయని, వాటిని ఎంక్వైరీ చేయడం జరిగిందన్నారు. రెండు రోజులలోపు వీటిని ఆన్లైన్‌లో అప్డేట్ చేయడం జరిగిందన్నారు. పోలింగ్ స్టేషన్ రేషనలైజేషన్‌కు సంబంధించి ఏఈఆర్ఓలు పరిశీలించడం జరిగిందన్నారు. ఒకే ఇంట్లో పది మంది కంటే ఎక్కువగా ఓటర్లకు సంబంధించి పూర్తి స్థాయిలో పరిశీలించి అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. అనమోలీస్‌కు సంబంధించి 176 జంక్ క్యారెక్టర్స్ ఎంక్వైరీ చేయడం జరిగిందని, అదే విధంగా మండల, జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నుండి జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, డిఆర్ఓ నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లిఖార్జునుడు, రమ, కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్, ఎన్నికల సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే ఆహారంతో ఆరోగ్యం పదిలం

• డాక్టర్ శ్రావణి



రుద్రవరం, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : అంగనవాడి కేంద్రాలలో ఇచ్చే ఆహారమును గర్భిణలు బాలింతలు తప్పకుండా తీసుకోవాలని రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రావణి తెలిపారు. మంగళవారం మండలంలోని చిన్న కంబలూరు అంగనవాడి సెంటర్‌లో పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే విధంగా ఆహారాన్ని తీసుకోవాలని గర్భవతులు బాధితులకు సూచించారు. ఆకుకూరలు కూరగాయలు పండ్లు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే రైస్, దాల్, ఆయిల్, గుడ్లు ,పాలు, రాగి పిండి, అటుకులు, ఖర్జూర, బెల్లం, పౌష్టికాహారం గురించి గర్భవతులకు బాలింతలకు తెలియజేసి సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు ఈసీసీఈ కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ యాక్టివిటీస్ వలన శారీరకాభివద్ధి భాషాభివద్ధి మానసికాభివద్ధి పిల్లలు మెదడు అభివృద్ధి జరుగుతుందని మహిళలకు తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కళావతి, ఎమ్మెల్ హెచ్ పి, సువర్ణ, ఎంపీహెచ్ఎస్, ఝాన్సీ రాణి, హెల్త్ అసిస్టెంట్ చంద్రకుమారి, అంగనవాడి టీచర్లు పద్మావతి, షాహినూర్, ఆశా కార్యకర్తలు శ్రీలక్ష్మి, కపావతి, పలువురు గర్భిణి స్త్రీలు, తల్లులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిల్లిగుండ్లలో డెంగ్యూ కేసుల పరిశీలన

• జిల్లా మలేరియా అధికారి ఎనూక రాజు



గోనెగండ్ల, సెప్టెంబర్ 12, (మనం న్యూస్) : గోనెగండ్ల మండల పరిధిలోని పిల్లిగుండ్లలో రెండు డెంగ్యూ కేసులు నమోదు కావడంతో వాటి కారణంగా గ్రామంలో అన్ని వీదులను పరిశీలించి కేసు నమోదు అయిన ప్రదేశాలలో దోమల మందును పిచికారి చేయించారు జిల్లా మలేరియా అధికారి ఏ. నూకరాజు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ ఏ విధంగా వస్తుందో అవి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు సీజనల్ వ్యాధ్యులు గూర్చి ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో సబ్ మానిటర్ అధికారి సాయి బాబా, సూపర్ వైజర్స్ హనుమంతు, పరమేష్, ఎంఎల్‌ఎపి, ఆశ వర్కర్లు,పిఎస్ పాల్గొనట్లు ఆయన తిలిపారు.

## కొత్త పింఛన్లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్



నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 12, (మనం న్యూస్) : నందికొట్కూరు మున్సిపాలిటీలోని సాయిబాబ పేట 8వ సచివాలయం పరిధిలోని 16,17వ వార్డులో అర్హత ఉండి లబ్ది పొందని వారికి రీవెరిఫికేషన్ చేసి రెండో విడత జాబితాలో భాగంగా మంగళవారం కొత్త పింఛన్లను పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం లబ్ధిదారులకు మున్సిపల్ చైర్మన్ కొత్త పింఛన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు షేక్ అబ్దుల్ రవూఫ్, కాటెపోగు చిన్నరాజు, లాలు ప్రసాద్ వైసిపి నాయకులు డి.రమేష్ వాలంటీర్ సురేష్, ఖాజాలు పాల్గొన్నారు.

## 16న చింతాలముని నల్లారెడ్డి స్వాముల టెంకాయల వేలం

గోనెగండ్ల, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): గోనెగండ్ల మండల కేంద్రంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ ఆది చింతాలముని నల్లారెడ్డి స్వాముల దశమి అక్టోబర్ నెల 4,5,6,7,8 తేదీలలో జరిగే దశమి ఉత్సవాలను పురస్కరించుకుని ఈనెల 16వ తేదీన టెంకాయల వేలం నిర్వహిస్తున్నామని ఆలయ పూజారులు తెలిపారు. దశమి ఉత్సవానికి రాష్ట్రంలోని నలుమూలల నుండే కాక తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలనుండి కూడా భక్తులు వస్తారని కావున టెంకాయల వేలానికి అందరూ పాల్గొనాలని ఆలయ కమిటీ కోరింది.

## రేపు ఓర్వకల్లులో జగనన్నకు చెబుదాం - స్పందన

• జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు, సెప్టెంబరు, 12, మనం న్యూస్ : మండలాల్లో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం నిర్వహణలో భాగంగా ఈ నెల 14 వ తేదీన ఓర్వకల్లు మండలంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఒక ప్రకటనలో తెలిపారు ఈ నెల 13 వ తేదీన ముఖ్య మంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ నిర్వహణపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా పత్తికొండలో నిర్వహించాల్సిన జగనన్న0కు చెబుదాం - స్పందన కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## పసుపుల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో బ్లడ్ డొనేషన్ ప్లాంటేషన్ క్యాంప్




కర్నూలు,సెప్టెంబర్ 12, మనం న్యూస్ : కర్నూలు మండలంలోని పసుపుల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పసుపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయబ్లడ్ డొనేషన్ క్యాంపు జరిగినది. ఈ క్యాంపు సమావేశం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.విజయమ్మ మాట్లాడుతూ ఉచిత రక్తదానం గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. 18 సంవత్సరంలు దాటిన ప్రతి ఒక్క వ్యక్తి రక్తదానం చేయవచ్చని, ఈ విధంగా రక్తదానం చేయడం వలన ఆపదలో ఆదుకున్న వారమవుతామని ఆమె తెలిపారు. ఈరోజు మన పాఠశాలలో రెడ్ క్రాస్ సొసైటీ వారు మన పాఠశాలకు మొక్కలు దానం చేయడం వలన వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరు మనం నివసించే ఏరియాలో ఈ విధంగా మొక్కలు నాటడం వలన పర్యావరణాన్ని కాపాడిన వారమవుతామని తెలిపారు. ఈ బ్లడ్ డొనేషన్ క్యాంపులో పాల్గొన్న రెడ్ క్రాస్ సొసైటీ వారికి మరియు పాఠశాల సిబ్బందికి , విద్యార్థులకు ప్రత్యేకమైన కతజ్ఞతలు తెలిపారు.




## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



పత్తికొండ సెప్టెంబర్ 12, మనం న్యూస్ : పత్తి కొండ మండలంలో ఉన్న, జెఎం తాండ స్కూ ల్లో పనిచేస్తున్న,ఉపాధ్యాయురాలు కళ్యాణికి సూర్ గ్రామంలో ఎస్ డబ్ల్యూ పాఠ శాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు వి నూతన్‌లకు జిల్లాలో ఉత్తమ ఉపాధ్యా యురాలు గా అవార్డుకు ఎంపిక పట్ల వీరికి ఇద్దరికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా పూలమాలలు శా లువలు వేసి సన్మానం చేయడం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎంఈఓలు మస్తాన్వలి, రమేష్, మాజీ సర్పంచ్ సోమశేఖర్, కొత్తపల్లి శంకర య్య, హెడ్మా స్టర్ మాలతి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి అస్పరి శ్రీనివాసులు,ఫారెస్ట్ డిపార్ట్మెంట్, రవి,బీసీ ఎంప్లాయిస్ అసోసియేష న్ తాలూకా కన్వీనర్ గంగన్న, చిన్న రంగన్న వాల్మీకి సంఘం పత్తికొండ మండల కన్వీనర్ పుచ్చకాయలమాడ రాముడు,టీచర్ తెలుగు పండిట్ జయచంద్ర ,జొన్నగిరి వార్డెన్ రమేష్, పగిడిరాయి హెల్త్ అసిస్టెంట్ రమేష్ చిన్నహుల్తే, సెక్రెటరీ రామకష్ణ, ఉపాధ్యా యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు వచ్చే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

• పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ జె.వి.రమణ



రుద్రవరం, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : పశువులకు వచ్చే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డైరెక్టర్ జె.వి.రమణ తెలిపారు. మంగళవారం ఆలమూరు పశు వైద్యశాల పరిదిలో చేపట్టిన పశువులకు వచ్చే పా రుడు వ్యాధి నివారణకు ఇచ్చే టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పశు వైద్యశాలలో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు వైద్యశాల పరిధిలో 40 వేల, పశువులు మేకలు గొర్రెలు పైగా ఉన్నాయని వీటికి ప్రస్తుత సీజన్లో పారుడు వ్యాధి నివారణకు టీకాలు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు టిఎం,ఆర్ ,దాణ విత్తనాలు, గడ్డి కత్తిరించే యంత్రాలు సబ్సిడీకి అందుబాటులో ఉన్నాయన్నారు. కావలసిన రైతులు 50 శాతం సబ్సిడీతో వాటిని కొనుగోలు చేయవచ్చు అన్నారు. ఆయన వెంట రుద్రవరం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ గిడ్డయ్య, ఆలమూరు పశువైద్యాధికారి డాక్టర్ నాగ ప్రసన్న పశువైద్య సిబ్బంది ఉన్నారు.

## వేధింపులు తాళలేక మహిళ ఆత్మహత్య



రుద్రవరం, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : మండల కేంద్రం రుద్రవరంలోని పడమటి వీధికి చెందిన వెంకటలక్ష్మి ( 32) వివాహిత వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై శరత్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన వివరాల మేరకు మహాదేవపురం గ్రామానికి చెందిన వెంకటలక్ష్మిని రుద్రవరం గ్రామానికి చెందిన సుబ్బారాయుడు అనే వ్యక్తి 14 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నారన్నారు. వీరికి ఒక అబ్బాయి ఇద్దరు అమ్మాయిలు ఉన్నారన్నారు. అయితే గత కొన్ని రోజుల నుంచి భర్త సుబ్బారాయుడు అత్త వెంకటలక్ష్మి మరది నాగేంద్ర ఆమెను అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేసే వారన్నారు. వారు వేధింపులు తారలేక పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకుందన్నారు. మతురాలు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## మండల స్థాయి వాలీబాల్ పోటీలలో రన్నర్‌గా నిలిచిన జడ్పీహెచ్‌ఎస్ మిలిటరీ కాలనీ జట్టు




కర్నూలు: సెప్టెంబర్ 12 మనం న్యూస్ : కర్నూలు నగర శివారులోని నందనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిలటరీ కాలనీ విద్యార్థులు మండల స్థాయి బాలుర వాలీబాల్ టోర్నమెంట్ విభాగంలో ఫైనల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇ.తాండ్రపాడు జట్టుపై ఓడి రన్నర్ గా నిలిచారు. అలాగే షాట్ పుట్ విభాగంలో భాను తేజేశ్వర్ గౌడ్ ద్వితీయ స్థానంలోనూ,100 మీటర్స్ రన్నింగ్ విభాగంలో ఎస్.మునిర్ అహ్మద్ ద్వితీయ స్థానంలోనూ, 400 మీటర్స్ రన్నింగ్ విభాగంలో విష్ణువర్ధన్ ద్వితీయ స్థానంలోనూ విజయాలు సాధించి పాఠశాలకు మంచి గుర్తింపుని తెచ్చారు. గవర్నమెంట్‌లో గెలుపొందిన, పాల్గొన్న జట్టులోని ప్రతి సభ్యునికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.రాజేశ్వరి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాసులు, ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మయ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## యోగ పోటీలలో సత్తా దాటిన సంసిద్ధ్ శ్రీలక్ష్మి పాఠశాల విద్యార్థులు

కర్నూలు, సెప్టెంబరు 12, మనం న్యూస్ : ఈ నెల 9 వ తేదీన యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వ ర్యంలో కర్నూలు ఇండోర్ స్టేడియంలో జరిగిన 48వ రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో సంసిద్ధ్ శ్రీల గక్ష్మి పాఠశాల విద్యార్థులు మను శ్రీ (8-10 బాలికల విభాగం) సాత్విక (8-10 బాలుర విభాగం) కష్ణప్రియ (10-12 విభాగం ) పాల్గొని మొదటి స్థానంలో నిలిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సంసిద్ధ్ స్కూల్ చైర్మన్ శ్రీవాస శ్రీనివాస రావు,సీఈవో మేడం ఇందూ సాను,పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సుశీల విద్యా ర్థులను అభినందించారు.




## కలెక్టరేట్ మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేయండి

• జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు, సెప్టెంబరు, 12, మనం న్యూస్ : కలెక్టరేట్ భవన సముదాయంలోని మరమ్మత్తు పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని సిపిఓను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.కలెక్టరేట్ భవన సముదాయంలో చేపడుతున్న పునరుద్ధరణ పనులలో భాగంగా సిపిఓ కార్యాలయంలో జరుగుతున్న మరమ్మతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఫ్లోరింగ్, ఇతర నిర్మాణపు పనులను పరిశీలించి,పనులు నాణ్యతగా చేయాలని పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ వెంట చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ అప్పలకొండ తదితరులు ఉన్నారు.



# గణేష్ నిమజ్జన మహోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు
- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డిలు



నంద్యాల, సెప్టెంబర్ 12, (మనంన్యూస్) : ఈ నెల 22వ తేదీ శుక్రవారం నాడు సామూహిక గణేష్ విగ్రహ నిమజ్జన మత్సవ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా శాంతియుత వాతావరణంలో వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పోలీస్ యంత్రాంగాన్ని, సంబంధిత అధికారులను సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డితో కలిసి సంబంధిత అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో మొదటి కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. డిఆర్ఓ పుల్లయ్య, గణేష్ మెత్సవ కేంద్ర సమితి కమిటీ అధ్యక్షులు గంగిశెట్టి విజయకుమార్, రామకృష్ణ విద్యా సంస్థల అధినేత జి. రామకృష్ణారెడ్డి, కార్యాద్య క్షులు వైద్యం నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి నెరవాటి అమర్నాథ్, సివి చలం బాబు, నిమ్మకాయల సుధాకర్, కోశాధికారులు ధమాం శంకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఈ నెల 22న స్థానిక చిన్నచెరువు కట్ట వద్ద ఉన్న వినాయక ఘాట్లో గణేష్ నిమజ్జనానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు కోరిన మేరకు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గణేష్ విగ్రహాల ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు, సంబంధితఅధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పరస్పర సహకారంతో నిమజ్జన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో దాదాపు 320 విగ్రహాలు నిమజ్జనం కానున్నట్లు కమిటీ సభ్యులు సూచిస్తున్నారని... ఇందుకు ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రధానంగా గణేష్ విగ్రహాలు ప్రయాణించే రోడ్డు మార్గాలైన మున్సిపల్ ఆఫీసు, సంజీవనగర్ గేటు, శ్రీనివాస సెంటర్, సిటీ బస్టాండ్, గాంధీచౌక్, కల్పనా సెంటర్, బైర్మల్ వీధి, బంగారు అంగళ్ల వీధి, రాజ్ థియేటర్, టెక్కె, సాయిబాబానగర్, ఎన్జీఓస్ కాలనీ, కోవెలకుంట్ల జంక్షన్, బొమ్మలసత్రం తదితర ప్రాంతాలలో విద్యుత్ తీగల సర్దుబాటు, రోడ్లకు ప్యాచ్ వర్క్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఊరేగింపు ప్రదేశాల్లోని ముఖ్య కూడలి ప్రాంతాల్లో త్రాగునీటి వసతి ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. నిమజ్జన ప్రదేశంలో పటిష్ట బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి ఈఈని ఆదేశించారు. భారీ గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు వీలుగా క్రేన్లను ఏర్పాటు చేయాలని ఉప రవాణాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చిన్న చెరువు, కుందూ నది సమీపంలో పుట్టీలతో పాటు



అవసరమైన స్విమ్మర్లను, లైఫ్ జాకెట్, రోప్స్ తదితర మెటీరియల్ తో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అగ్నిమాపక, మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. గాంధీ చౌక్, చిన్న చెరువు సమీపంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డియంహెచ్వోను ఆదేశించారు.జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ రూట్ మ్యాప్ ప్రకారం గణేష్ విగ్రహాల ఊరేగింపుకు పకడ్బందీ ప్రణాళికతో పాటు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పోలీస్ యంత్రాంగానికి సంపూర్ణ సహకారం అందించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసు శాఖకు సహకరించి గణేష్ నిమజ్జోత్సవం పూర్తయ్యేంతవరకు కార్యకర్తలు సహకరించాలని సూచించారు.

## స్కూల్ గేమ్స్ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తా

- సీఈఓ రమణ



కర్నూలు సెప్టెంబర్ 12, మనం న్యూస్ : స్కూల్ గేమ్స్ కర్నూలు మండల స్థాయి పోటీల ఎంపిక ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సీఈఓ రమణ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి లక్ష్మయ్య, కర్నూల్ జిల్లా వ్యాయామ సంఘము కార్యదర్శి, మండల ఇంచార్జి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఇంచార్జి విజయకుమార్ ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. సీఈఓ రమణ మాట్లాడుతూ స్కూల్ గేమ్స్లో జాతీయ స్థాయిలో ఎంపిక అయితే వారికి అయ్యే ఖర్చు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ నుంచి భరిస్తుందని క్రీడాకారులు క్రీడల్లో బాగా రాణించి కర్నూలు జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు.జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి లక్ష్మయ్య మాట్లాడుతూ ఈరోజు జరుగుతున్న 9 క్రీడాంశాలలో ఎంపిక పోటీలలో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని క్రీడాకారులకు ప్రభుత్వం చార్జీలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉందని ఎవరైతే రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎంపిక అవుతారో వారు స్వంత ఖర్చులతో పోయి రావాలని సూచించారు.కర్నూల్ ఇంచార్జి, జిల్లా వ్యాయామ సంఘము ముఖ్య కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రైదాకారులకు మధ్యాహ్నం భోజనం ప్రభుత్వం పెట్టిస్తుందని ఈరోజు ఎంపిక అయిన వారు ఆక్టోబర్లో జరిగే జిల్లా స్థాయి పోటీలకు సన్నద్ధం కావాలని కోరారు. నియోజకవర్గ ఇంఛార్జి విజయ్ కుమార్ మాట్లాడుతూ అందరూ దాదాపు 400 మంది మండల స్థాయిలో పాల్గొనడం హర్షించదగ్గ విషయం అన్నారు. తరువాత కబడ్డీ క్రీడాకారులను సీఈఓ రమణ క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలు ప్రారంభించారు.

## యువ నేత జన్మదిన వేడుకలు



మంత్రాలయం, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : మంత్రాలయం నియోజకవర్గ వైఎస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎమ్మిగనూరు పట్టణంలోని భీమా నిలయంలో టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో రచ్చుమర్రి నాయకులు, మంత్రాలయం మండల కేంద్రంలోని రాఘవేంద్ర సర్కిల్లో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ జి. భీమారెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య నేతత్వంలో కేక్ కట్ చేసి, బాణ సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అదే విధంగా పాతవూరులోని శివాలయం వద్ద ఆడిటర్ శంకర్ స్వామి శ్రీ రామలింగేశ్వర స్వామికి రుద్రాభిషేకం చేయించి నాయకులకు, కార్యకర్తలకు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెట్రోలు బంక్ శీనన్న, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, రోగప్ప, బొజ్జప్ప, రవి రెడ్డి, మేకల నారయణ, చెట్నేహళ్లి సర్పంచ్ అంజిని, ఉప సర్పంచ్ టెల్ పరమేష్, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, రామాంజనేయులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రాంపురం రెడ్డి సోదరుల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం

- కొత్త పెన్షన్లు పంపిణీ ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి



బేతంచర్ల సెప్టెంబర్12,మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి పాల్గొన్నారు. మండల పరిధిలో యం బాయి గ్రామానికి అనుబంధమైన మండ్ల వాని పల్లె రుద్రవరం గ్రామాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి గ్రామంలో లబ్ధి పొందిన పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వారికి తెలియపరచి వారికి ఉన్న సమస్యలు ప్రభుత్వం నుండి అందవలసిన పథకాలు రాని ఎడల మా దష్టికి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు గ్రామ సచివాలయాల్లో మీ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేశారని గ్రామ ప్రజలందరూ అర్హులైన వారు ప్రభుత్వం నుండి పథకాలను సద్వినిగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో గూని నాగరాజు కోడె వెంకటేశ్వర్లు తిరుమలేష్ రెడ్డి త్రికోటేశ్వర చంద్రశేఖర్ ఉప సర్పంచ్ గాజుల శీను గాజుల జనార్ధన్ చిన్న స్వామి వెంకట రాముడు బాలుడు తదితరులు పాల్గొన్నారు. కొత్త పెన్షన్లు అందిస్తున్న ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి బేతంచర్ల మండల పరిధిలో రుద్రవరం గ్రామంలో కొత్తగా వచ్చిన పెన్షన్లు ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి గ్రామ సర్పంచ్ యుగంధ అర్హులైన వారికి కొత్త పెన్షన్లు అందజేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గూని నాగరాజు గోరుమా నుకొండ కోడే వెంకటేశ్వర్లు తిరుమలేష్ రెడ్డి త్రికోటేశ్వర చంద్రశేఖర్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# పోరాటాలకు సిద్ధం కండి





కర్నూలు సెప్టెంబర్ 12, మనం న్యూస్ : ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ విస్తత స్థాయి సమావేశమునకు ముందుగా పార్లమెంట్ మరియు అసెంబ్లీ నియోజకవర్గముల ఇంచార్జీలు సమావేశమై భవిష్యత్ కార్యచరణ గురించి రాష్ట్ర పార్టీ ఇచ్చిన అజెండా అంశములను చర్చించడం జరిగింది. తర్వాత నాయకులందరూ విస్తత స్థాయి సమావేశం హాల్కు చేరుకొని పార్టీ వ్యవస్థాపకులు కీ,శే, నందమూరు తారకరామారావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం విస్తత స్థాయి సమావేశం ప్రారంభించడం జరిగింది. కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, యం.యల్.సి బి.టి.నాయుడు అధ్యక్షతన ఈ రోజు కర్నూలు నగరంలోని మౌర్యా ఇన్, పరిణయ ఫంక్షన్ హాల్ నందు సాయంత్రం 4 గంతల నుండి 6 గంటల వరకు నిర్వహించడం జరిగింది. సమావేశంలో హాజరైన నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడలేదని, రాష్ట్ర ప్రభువం సిమోన్స్ సంస్థకు రాష్ట్ర వాటాగా చెల్లించింది కేవలం 10 శాతం మాత్రమే అంటే కేవలం జి.యస్.టి కలుపుకొని 370 కోట్లు టిడిపి ప్రభుత్వం చెల్లించింది అయితే సి.ఐ.డి మాత్రం 240 కోట్ల రూపాయలను డిజైన్ టెక్ సంస్థకు చంద్రబాబు నాయుడు బదలాయించారని కేసు నమోదు చేసింది. ఇది అవాస్థవమని తెలిపారు. సమవేశమునకు తెలుగుదేశంపార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, నియోజకవర్గం పార్టీ ఇంచార్జీలు శ్రీయుతులు భూమా అఖిల ప్రియ (ఆళ్ళగడ్డ), బుడ్డా రాజశేఖర్ రెడ్డి (శ్రీశైలం), గౌరు వెంకట రెడ్డి (నందికొట్కూరు కో ఆర్డినేటర్), టి.జి. భరత్ (కర్నూలు), గౌరు చరితా రెడ్డి (పాణ్యం), భూమ బ్రహ్మానంద రెడ్డి ( నంద్యాల), బి.సి.జనార్ధన్ రెడ్డి (బనగానపల్లె), ధర్మవరం సుబ్బా రెడ్డి (డోన్), కె.ఇ.శ్యాం (పత్తికొండ), ఆకెపోగు ప్రభాకర్ (కోడుమూరు), బి.వి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు), పి.తిక్కా రెడ్డి (మంత్రాలయం), కె.మీనాక్షి నాయుడు (ఆదోని), రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు మొదలగు వారితో పాటు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.సమావేశంలో నాయకులందరూ ముక్త కంఠంతో సమావేశమునకు హాజరయిన వారిని ఉద్దేశించి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గారు విడుదల అయ్యేంత వరకు పార్టీ నిర్దేశించిన నిరాహార దీక్షల్లో మీ మీ పరిధిల్లో కొనసాగించాలని ఈ అక్రమ అరెస్ట్ గురించి ప్రజలకు వివరించాలని తెలియజేశారు. సమావేశం అనంతరం మౌర్యా ఇన్ సర్కిల్ నందు నల్ల బ్యాడ్జీలు ధరించి రోడ్డు పై బైటాయించి నిరసన తెలియజేశారు. అనంతరం రేపటి నిర్వహించనున్న నిరాహార దీక్షలకు అనుమతి కోరుతూ పోలీసు ఉన్నాతాధికారులను కలవడం జరిగింది.

## బాల్యవివాహాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోండి

- కమిటీలు చురుకుగా వ్యవహరించాలి
- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



నంద్యాల, సెప్టెంబర్ 12, (మనంన్యూస్) : బాల్య వివాహ నిరోధక చట్టాన్ని జిల్లాలో పటిష్టంగా అమలుచేసి బాల్య వివాహాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ కమిటీ సభ్యులను, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ బాల్య వివాహాల నిరోధక చట్టంపై వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్తో పాటు జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ బాల్య వివాహాల నియంత్రణకు ఏర్పాటు చేసిన గ్రామ, పట్టణ స్థాయి కమిటీలు చురుకుగా వ్యవహరించి అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో సచివాలయ సిబ్బందితో పాటు అందుబాటులో ఉన్న మానవ వనరులను వినియోగించుకుని బాల్య వివాహాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 18 సంవత్సరాల్లోపు వున్న పిల్లల జాబితా అన్ని పాఠశాలల్లో అందుబాటులో ఉందని సచివాలయ సిబ్బందితో కోఆర్డినేట్ చేసుకొని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బాల్య వివాహాలను వ్యతిరేకించిందేకు విద్యావంతులు, మేధావులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసి అరికట్టేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో బాల్య వివాహాలు జరిగే గ్రామాలు, వీటికి గల మూల కారణాలను అన్వేషించి వ్యవస్థను సరిచేసేందుకు కమిటీ సభ్యులు కషి చేయాలన్నారు. చిన్న వయస్సులోనే వివాహాలు చేయడం వలన పిల్లలు మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పడే అంశాలపై తల్లిదండ్రులకు సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే సంబంధిత సమాచారాన్ని చేరవేసే మెకానిజాన్ని పకడ్బందీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాల్య వివాహాలను నివారించడం ద్వారా మాతా,శిశు మరణాలు తగ్గుముఖం పడతాయన్నారు. బాల్య వివాహాలు జరిపితే శిక్ష అనేది ఒక భాగం మాత్రమేనని ఇందుకు తగ్గ కౌన్సిలింగే ప్రధానమని పక్కాగా నిర్వహిస్తే సులభంగా అరికట్టవచ్చని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో నెట్వర్క్ ఉన్న నేపథ్యంలో బాల్య వివాహాలు జరుగుతున్న కమ్యూనిటీ వర్గాలను గుర్తించి అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా సుగాలి, చెంచు, బుడగజంగాలు తదితర వర్గాల్లో ఫోకస్ పెట్టి నియంత్రించాలన్నారు. అనంతరం బాల్య వివాహాల నిషేధ చట్టం వాల్పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు జుబేదా బేగం, మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ నిర్మల, బాలల సంరక్షణాధికారి శారద, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలనే నినాదంతో భారత యాత్ర

కర్నూలు సెప్టెంబర్ 12, మనం న్యూస్ : ఆల్ ఇండియా ప్రైమరీ టీచర్స్ ఫెడరేషన్(ఏఐపిటిఎఫ్) ఆధర్వ్యంలో ఈ నెల ఉపాధ్యాయ దినోత్సవం (సెప్టెంబర్ 5) రోజు నుండి పాత పెన్షన్ విధానం ను పునరుద్ధరణ చేయాలి అని భారత యాత్ర కన్యా కుమారి నుండి ప్రారంభం అయింది. ఈ యాత్ర ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ములోకి సెప్టెంబర్ 15 వ తారీఖు ఉదయం చిత్తూరు జిల్లా వేలూరు వద్ద ప్రవేశిస్తుంది.16 వ తేదీ ఉదయం అనంతపూర్ జిల్లా యందు మధ్యాహ్నం కర్నూలు జిల్లా యందు ప్రవేశిస్తుంది. చిత్తూరు పట్టణం యందు ప్రదర్శన, సమావేశము, అనంతపురం పట్టణంలో ప్రదర్శన,సమావేశము, కర్నూలు పట్టణంలో ప్రదర్శన, లలిత కళా సమితి, సి క్యాంప్లో విలేకరుల సమావేశం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమము ఉద్దేశ్యం పాత పెన్షన్ విధానాన్ని దేశం అంతటా పున రుద్ధరణ చేయటం.ఈ యాత్ర లో తమిళ నాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, వివిధ రాష్ట్రాల ప్రైమరీ టీచర్స్ సంఘ నాయకులు పాల్గొనడం జరగుతుంది. కాబట్టి ఈ మూడు జిల్లా లలోనీ ఉపాధ్యాయ, ఉద్యోగులు అందరూ ఈ కార్య క్రమంలో పాల్గొని పాత పెన్షన్ పునరుద్ధరణ తమ యొక్క లక్ష్యం అనే విషయాన్ని ప్రభుత్వానికి స్పష్ట పరచే విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గో నాలని ఏపి ప్రైమరీ టీచర్స్ అసోసి యేషన్ (ఆప్టా) రాష్ట్ర అధ్యక్షుడు ఏజి ఎస్ గణపతి రావ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రకాష్ రావులు ఈ మేరకు తెలిపారు.




## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి



క్రిష్ణగిరి, సెప్టెంబర్ 12, (మనం న్యూస్) : క్రిష్ణగిరి మండల పరిధిలోని అమకతాడు, కంబాలపాడు గ్రామ సచివాలయాలను మంగళవారం ఎంపీపీ డాక్టర్ కంగారు వెంకటరామిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. అలాగే గ్రామాల్లో ఉండే ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా పనిచేయాలన్నారు. సచివాలయంలో ప్రతిరోజు సాయంత్రం స్పందన కార్యక్రమం ఏర్పాటు చేసి వచ్చే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్యదర్శులకు సూచించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల ద్వారా రోగులకు వైద్య సేవలు అందించండి

- వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



నంద్యాల, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో రోగులకు వైద్య సేవలు అందించేందుకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై సంబంధిత వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ డా.జప్రుల్లా, స్టేట్ నోడల్ అధికారి రామనాధం, ఆరోగ్యశ్రీ డిస్టిక్ కోఆర్డినేటర్ రూపేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఈనెల 30 వ తేదిన రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లాంఛనంగా ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఇందుకు తగ్గ ఏర్పాట్లు పూర్తి చేసుకునేందుకు పకడ్బందీ ఏర్పాట్లు ప్రణాళిక రూపొందించుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వాలంటీర్లు విస్తత ప్రచారం కల్పించాలన్నారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి హెల్త్ క్యాంపులకు సంబంధించిన వివరాలు వారికి తెలియజేయాలన్నారు. సచివాలయ సమీప ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించి పేషంట్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన చెక్ లిస్ట్ ప్రకారం మలేరియా, డెంగ్యూ, బి.పి, షుగర్ తదితర వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మెడికల్ కిట్లను పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసుకోవాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు.

## అతడి వల్లే హిట్‌మ్యాన్ ఈ స్థాయికి వచ్చాడు..




● గంభీర్ ఆసక్తికర కామెంట్స్

భారత మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ వల్లే రోహిత్ శర్మ ఇంత గొప్ప ప్లేయర్గా ఎదిగాడని మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ అన్నాడు. కెరీర్ ఆరంభంలో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన రోహిత్ ఆ తర్వాత ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్‌గా ఎదిగాడని గంభీర్ వ్యాఖ్యానించాడు. 'ప్రతిభను ప్రోత్సహించడంలో ధోనీ స్టైలే వేరు. కెరీర్ ఆరంభంలో ఎన్నో ఇబ్బందులు పడ్డ రోహిత్కు మహీ అండగా నిలిచాడు. అందుకే మనం ఇప్పుడు రోహిత్లో ఇంతటి విధ్వంసక వీరుడిని చూడగలుగుతున్నాం' అని గౌతీ అభిప్రాయపడ్డాడు. వన్డే క్రికెట్లో మరే ప్లేయర్కు సాధ్యం కాని రీతిలో మూడు డబుల్ సెంచరీ బాదిన రోహిత్ను ధోనీ ఎంతగానో ప్రోత్సహించాడని, దాని ఫలితంగానే భారత్కు గొప్ప ఓపెనర్ దక్కాడని గంభీర్ వెల్లడించాడు. 2007 టీ20 ప్రపంచ కప్లో ధోనీ సారథ్యంలోనే రోహిత్ ఆడాడు. అయితే.. మిడిలార్డర్ నుంచి ఓపెనర్గా ప్రమోషన్ పొందిన తర్వాత రోహిత్ భారీగా పరుగులు సాధించిన విషయం తెలిసిందే. ఆసియాకప్ సూపర్-4లో భాగంగా శ్రీలంతో మ్యాచ్లో హిట్మ్యాన్ అర్ధశతంకతో చెలరేగాడు. దాంతో వన్డే కెరీర్లో 10 వేల పరుగుల మైలురాయిని దాటాడు. అయితే తొలి 100 ఇన్నింగ్స్లో పెద్దగా ప్రభావం చూపలేకపోయిన రోహిత్.. ఆ తర్వాత దంచికొడుతున్నాడు. వన్డే క్రికెట్లో హిట్మ్యాన్ తొలి 100 ఇన్నింగ్స్లో 2,752 పరుగులు మాత్రమే చేశాడు. ఆ తర్వాత 141 ఇన్నింగ్స్లో 7,248 రన్స్ చేసి పది వేల పరుగుల వీరుల జాబితాలో చేరాడు.




# స్కోరింగ్ గేమ్‌లో శ్రీలంక చిత్తు..

## ఫైనల్ చేరిన టీమిండియా!

కొలంబో: ఆసియాకప్ 2023లో టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. శ్రీలంకతో జరిగిన సూపర్-4 మ్యాచ్లో టీమిండియా 41 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ టోర్నీలో టీమిండియాకు ఇది హ్యాట్రిక్ విజయం. శ్రీలంక స్పిన్నర్ల ధాటికి బ్యాటర్లు విఫలమైనా.. బౌలర్లు అసాధారణ ప్రదర్శనతో సత్తా చాటారు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా 49.1 ఓవర్లలో 213 పరుగులకు కుప్పకూలింది. రోహిత్ శర్మ(48 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సతో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. ఇషాన్ కిషన్(61 బంతుల్లో ఫోర్, సిక్స్తో 33), కేఎల్ రాహుల్(44 బంతుల్లో 2 ఫోర్లతో 39) పర్వాలేదనిపించారు. చివర్లో అక్షర్ పటేల్(26, సిరాజ్(5 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. లంక బౌలర్లలో దునిత్ వెల్లలాగే(5/40) ఐదు వికెట్లతో సత్తా చాటగా.. చరిత్ అసలంక (4/14) నాలుగు వికెట్లు తీసాడు. మహీశ్ తీక్షణకు ఓ వికెట్ దక్కింది. అనంతరం లక్ష్య చేధనకు దిగిన శ్రీలంక 41.3 ఓవర్లలో 172 పరుగులకు కుప్పకూలింది. ధనంజయ డిసిల్వా (66 బంతుల్లో 5 ఫోర్లతో 41), దునిత్ వెల్లలాగే(46 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్తో 42 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్(4/43) నాలుగు వికెట్లతో సత్తా చాట గా.. జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా రెండేసి వికెట్లు తీసారు. మహమ్మద్ సిరాజ్, హార్దిక్ పాండ్యాకు తలో వికెట్ దక్కింది. ఈ విజయంతో టీమిండియా ఆసియాకప్ ఫైనల్ బెర్తు ఖరారు చేసుకుంది. 214 పరుగుల స్వల్ప లక్ష్యచేధనకు దిగిన శ్రీలంకకు టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా దిమ్మతిరిగే షాకిచ్చాడు. ఇన్నింగ్స్ మూడో ఓవర్లోనే ఓపెనర్ పాతుమ్ నిస్సంక(6)ను కీపర్ క్యాచ్గా పెవిలియన్ చేర్చాడు. క్రీజు లోకి వచ్చిన కుశాల్ మెండిస్ మూడు బౌండరీలతో జోరు కనబర్చగా.. బుమ్రా స్టన్నింగ్ డెలివరీతో క్యాచ్ ఔట్ చేశాడు. ఆ వెంటనే మరో ఓపెనర్ దిముత్ కరుణ రత్నే(2) మహమ్మద్ సిరాజ్ ఔట్ చేశాడు. క్రీజులోకి వచ్చిన సదీర సమర విక్రమార్క, చరిత్ అసలంక ఆచితూచి ఆడటంతో శ్రీలంక పవర్ ప్లేలో మూడు వికెట్లకు 39 పరుగులు చేసింది.

## ఎవరయ్యా నువ్వు.. ఇంత టాలెంటెడ్‌గా ఉన్నావ్?

కొలంబో: 'దునిత్ వెల్లలాగే' క్రికెట్ ప్రపంచంలో మారుమోగుతున్న పేరు. ఈ 20 ఏళ్ల శ్రీలంక యువ స్పిన్నర్ సంచలన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆసియాకప్ 2023లో భాగంగా భారత్తో జరిగిన సూపర్ 4 మ్యాచ్లో(5/40) ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఈ ఐదు వికెట్లు కూడా టీమిండియా కీలక బ్యాటర్లవి కావడం విశేషం. శుభ్మన్ గిల్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యాలను పెవిలియన్ చేర్చి భారత్ పతనాన్ని శాసించాడు. 80 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన టీమిండియాను వెల్లలాగే అతలాకుతలం చేశాడు. 11వ ఓవర్లో బౌలింగ్కు దిగిన అతను ముందుగా శుభ్మన్ గిల్ను క్లీన్ బౌల్ చేశాడు. 14వ ఓవర్లలో సెంచరీ హీరో విరాట్ కోహ్లీని క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు. 16వ ఓవర్లో హాఫ్ సెంచరీతో క్రీజులో సెట్ అయిన రోహిత్ శర్మను క్లీన్ బౌల్ చేశాడు. దాంతో 11 పరుగుల వ్యవధిలోనే టీమిండియా మూడు వికెట్లు కోల్పోయింది. అనంతరం కీలక భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఇషాన్-రాహుల్ జోడిని విడదీసాడు. కేఎల్ రాహుల్ను క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు. తద్వారా భారత టాప్-4 బ్యాటర్లను పెవిలియన్ చేర్చిన తొలి బౌలర్గా చరిత్రకెక్కాడు. ఆ కొద్దిసేపటి హార్దిక్ పాండ్యాను ఔట్ చేసి ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఈ ప్రదర్శనతో హీరోగా మారిన దునిత్ వెల్లలాగే పేరు సోషల్ మీడియా వేదికగా మారుమోగుతోంది. అతని బ్యాక్ రౌండ్ తెలుసుకునేందుకు నెటిజన్లు తెగ ఆసక్తి కనబరుస్తున్నారు.

'ఎవడ్రా నువ్వు ఇంత టాలెంటెడ్గా ఉన్నావ్'అంటూ మీమ్స్ ట్రెండ్ చేస్తున్నారు. ఇక 2003లో కొలంబోలో జన్మించిన వెల్లలాగే సెయింట్ జోసెఫ్ కాలేజీలో విద్యను పూర్తి చేశాడు. గతేడాది పల్లెకెలె వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్తో అంతర్జాతీయ క్రికెట్లోకి అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు ఒకే ఒక టెస్ట్ పాకిస్థాన్తో ఆడిన వెల్లలాగే.. మూడు ఫార్మాట్లలో కలిసి 16 వికెట్లు తీసాడు. శ్రీలంక అండర్ 19 ప్రపంచకప్కు సారథిగా వ్యవహరించిన వెల్లలాగే.. స్కాట్లాండ్, ఆస్ట్రేలియా జట్లపై ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. అండర్ 19 ప్రపంచకప్లో అతనే టాప్ పెర్ఫామర్. మొత్తం 17 వికెట్లు తీసాడు. బ్యాటింగ్లో 264 పరుగులు చేసి శ్రీలంక తరఫున టాప్ స్కోరర్గా నిలిచాడు. అండర్ 19 ప్రపంచకప్లో ఆస్ట్రేలియాపై హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. సౌతాఫ్రికాపై 113 పరుగులతో సత్తా చాటాడు.



## నయన్ రెమ్యునరేషన్..
## ఏమి డిమాండ్ బాబోయ్!

సినిమా ఇండస్ట్రీలో ప్రతి ఏడాది పదుల సంఖ్యలో కొత్త తరహా భామలు సినిమా ఇండస్ట్రీలోకి ప్రవేశిస్తున్నారు. అయితే వారిలో ఎవరో ఒక్కరు మాత్రమే మంచి క్రేజ్ అందుకుంటున్నారు. ఇక కొంతమంది సీనియర్ హీరోయిన్స్ అయితే నేటి తరం హీరోయిన్స్ కు కూడా గట్టి పోటీని అయితే ఇస్తున్నారు. ఇక అలాంటి వారిలో నయనతార టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఎంతో మంది బ్యూటీలు వస్తున్నారు వెళ్తు న్నారు కానీ నయనతారకు పోటీగా మాత్రం ఎవ్వరు నిల బడడం లేదు. ఎందుకంటే ఏదైనా పాత్ర కోసం నయన తారను ఫిక్స్ చేసుకుంటే మాత్రం దర్శకనిర్మాతలు మరో ఆలోచన చేయడం లేదు. ఆమెకు ఆల్టర్ నేటివ్‌గా ఇప్పుడు ఏ హీరోయిన్స్ కూడా ఇండస్ట్రీలో లేరు అనేలా ఆమె కెరీర్ కొనసాగుతోంది. ఆమె ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 20 ఏళ్లు పూర్తయింది. ఇక నయనతార రెమ్యునరేషన్ ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉంది. సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా ఆమె ముందుకు కొనసాగుతోంది. ఇక ప్రస్తుతం అయితే సౌత్ ఇండస్ట్రీలోనే అత్యధిక స్థాయిలో రెమ్యునరేషన్ అందుకుంటున్న హీరోయిన్స్ లిస్టులో కూడా ఆమె నెంబర్ వన్ పొజి షన్లోకి చేరడం విశేషం. ఇక సమంత ఆ తరహా రేంజ్ లో క్రేజ్ అందుకుంటున్నప్పటికీ కూడా ఆమె పారితోషకం ఆరు కోట్లు దాటలేదు. కానీ ఇప్పుడు నాయనతార 10 కోట్లకు దాటినట్లుగా తెలుస్తోంది. జీఎస్టితో కలిపి ఆమె 11 కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం చెన్నై వర్గాల్లో కూడా ఇదే హాట్ టాపిక్‌గా మారుతుంది. నయనతారను కూడా అవకాశాలు పెరుగుతు న్నాయి. ఇక ప్రముఖ దర్శక నిర్మాతలు కూడా ఆమెతో సినిమా లు చేసేందుకు గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం లైనప్‌లో అయితే ఎక్కువగా లేడి ఓరియెంటెడ్ ప్రాజెక్టులు ఉన్నాయి. అలాగే బాలీవుడ్ ఇండస్ట్రీ నుంచి కూడా ఆమెకు జవాన్ తర్వాత అవకాశాలు పెరిగే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. కొంతమంది బాలీవుడ్ దర్శకులు కూడా ఇప్పటికే నయనతారను సంప్రదించినట్లు సమాచారం. ఇక నెక్స్ట్ అయితే నయనతార నుంచి జయం రవితో ఒక సినిమా రాబోతోంది. ఇక సౌత్ ఇండస్ట్రీలోనే మరో రెండు ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయి. పెళ్లి అయిన తర్వాత ఒక తల్లిగా భార్యగా తన జీవితాన్ని కొన సాగిస్తున్న నయనతార ఇంకా అగ్ర హీరోయిన్ గా పారితోషకం అందుకుంటూ తన డిమాండ్ ను పెంచుకుంటోంది. ఒక విధంగా ఇటీవల కాలంలో ఇది బెస్ట్ రికార్డు అని చెప్పవచ్చు. మరి ఆమె క్రేజ్ ఇంకా ఎన్ని రోజులు కొనసాగుతుందో చూడాలి.

## నాలుగు నెలలు షూటింగ్‌కు ప్రభాస్ బ్రేక్..?

బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉన్న స్టార్ హీరోల్లో టాప్లో ఉంటాడు ప్రభాస్. ఈ గ్లోబల్ స్టార్ యాక్టర్ ఖాతాలో సలార్తోపాటు కల్కి 2898 ఏడీ సినిమాలున్నాయి. ఈ రెండు పాన్ ఇండియా సినిమాలు కాగా.. టాలీవుడ్ డైరెక్టర్ మారుతితో కలిసి రాజా డీలక్స్ (వర్కింగ్ టైటిల్) కూడా చేస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా రానుందని తెలిసిందే. అయితే వరుసగా ఏదో ఒక సినిమా షూటింగ్ షెడ్యూల్‌తో బిజీగా ఉంటున్న ప్రభాస్ విశ్రాంతి తీసుకోబోతున్నాడన్న వార్త ఒకటి నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ప్రభాస్ మోకాలి ఆపరేషన్ కోసం యూరప్ వెళ్లాడని తెలిసిందే. దీనికోసం ప్రభాస్ యూరప్‌లో 1 -2 నెలలు ఉండబోతున్నాడట. భారత్‌కు తిరిగొచ్చిన తర్వాత 6 నుంచి 7 వారాలు విశ్రాంతి తీసుకోవాలని ప్లాన్ చేసుకున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్‌చల్ చేస్తోంది. ఈ లెక్కన ప్రభాస్ వచ్చే 3-4 నెలలపాటు సినిమా షూటింగ్లేమీ పెట్టుకోవడం లేదన్నమాట. ప్రశాంత్ నీల్ డైరెక్షన్లో నటిస్తున్న సలార్ పార్ట్-1 టీజర్ విడుదల చేయగా.. డార్క్‌షేడ్స్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చే స్టన్నింగ్ విజువల్స్ మధ్య ప్రభాస్ ఎంట్రీ సీన్లు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి.



మనం సినిమా
manamcinema

## వామ్మో దక్షా..
## ఏంటా అందాలు..!




టాలీవుడ్ యంగ్ హీరోయిన్ దక్ష నగార్కర్‌కి పరిచయం అవసరం లేదు. చేసింది చాలా తక్కువ సినిమాలు అయినా, గుర్తింపు మాత్రం చాలా తొందరగానే సంపాదించుకుంది. అయితే, గుర్తింపు వచ్చినా, స్టార్ హీరోయిన్ కాదు కదా, మీడియం రేంజ్ హీరోయిన్ కూడా కాలేకపోయింది. అయితే, ఆమె అందానికి మాత్రం వంక పెట్టే పని లేదు. అయితే, సినిమాల్లో అవకాశాలు రాకున్నా, సోషల్ మీడియాలో మాత్రం చాలా చురుకుగా ఉంటుంది. తాజాగా కొన్ని ఫోటోలు షేర్ చేయగా, అవి వైరల్ గా మారాయి. సూపర్ మోడల్ లాగా ముస్తాబై కనిపించింది. చాలా స్టైలిష్‌గా ఉంది. ఆ డ్రెస్ కూడా స్పెషల్‌గా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఇక ఆ డ్రెస్‌లో నుంచి తన అందాలు క్లియర్‌గా కనిపించేలా డిజైన్ చేయడం విశేషం. మరోవైపు థైస్ షో కూడా చేసింది. ఇక, కళ్లకు గాగుల్స్ పెట్టి, హెయిర్ లీవ్ చేసి, స్టైలిష్‌గా ఫోజులు ఇచ్చింది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.